



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 155 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 | పేజీలు : 12 | వెల : 2/-


## ఈరోజు చాలా పెద్ద గొప్ప దినం

### పరస్పర సుంకాలపై ట్రంప్ సంచలన పోస్ట్




**వాషింగ్టన్ :** భారత ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశానికి కొన్ని గంటల ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో సంచలన పోస్ట్ తో ఊహాగానాలకు ఆజ్యం పోశారు. ఈ పోస్ట్ లో ఆయన వాణిజ్యంలో పెద్ద ఎత్తుగడను సూచించారు. ప్రధాని మోడీతో తన సమావేశంలో సుంకాలు చర్చించబడతాయని భావిస్తున్న తరుణంతో ట్రంప్ ఈ మేరకు పోస్ట్ చేయడం గమనార్హం. "టుడే ఈజ్ ద బిగ్ వన్:రెసిప్రోకల్ టారిఫ్స్"

మిగతా 2

## మూడో ప్రపంచ యుద్ధానికి పుతిన్ ప్లాన్

### రష్యా సన్నాహాలను బయటిపెట్టిన నిఘా రిపోర్ట్!



**రష్యా :** ప్రపంచం మరోసారి ప్రపంచ యుద్ధం అంచున నిలిచింది. గత రెండు ప్రపంచ యుద్ధాల మాదిరిగానే మూడో ప్రపంచ యుద్ధం కూడా యూరప్ లోనే ప్రారంభం కానున్నట్లు తెలిసింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఐదేళ్లలోపు యూరప్ లో ఒక పెద్ద యుద్ధాన్ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని నిఘా వర్గాలు తెలిపాయి. డానిష్ నిఘా సంస్థ రష్యా సైనికి సామర్థ్యాలను అంచనా వేసిందని బ్రిటీష్ మీడియా సంస్థ ది సన్ నివేదించింది. నాటోపై పూర్తి స్థాయి దాడిని ప్రారంభించే ముందు పొరుగు దేశాలపై యుద్ధం చేయడానికి పుతిన్ సిద్ధంగా ఉండవచ్చని ఆ నివేదిక

మిగతా 2

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన



**మణిపూర్ :** మణిపూర్‌లో నెలకొన్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే మణిపూర్ ముఖ్యమంత్రి పదవికి బీరేన్ సింగ్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి పాలన విధించడంతో మణిపూర్‌లో శాంతి భద్రతల విషయంలో కేంద్రం మరింత కఠినంగా వ్యవహరించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఉద్రిక్తతల నేపథ్యంలో సీఎం బీరేన్ సింగ్ రాజీనామా :** మణిపూర్ ముఖ్యమంత్రి పదవికి ఆదివారం బీరేన్ సింగ్ రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లాకు అందజేశారు. ఇప్పటి వరకు మణిపూర్ ప్రజలకు

మిగతా 2

## ఏమిచ్చామా..?

### 'తెలంగాణ'పై నిర్మలా సీతారామన్ హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటులో గురువారం ఆమె మాట్లాడుతూ.. బడ్జెట్‌లో తెలంగాణకు ఏమీ ఇవ్వలేదన్న కాంగ్రెస్ ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన నాటికి తెలంగాణ మిగులు బడ్జెట్‌లో ఉందని, ఆ తర్వాతే అప్పుల్లో కూరుకుపోయిందన్నారు. అయితే, తాను ఏ పార్టీని నిందించడం లేదన్నారు. ఆ తర్వాత తెలంగాణకు కేటాయించిన నిధులు, అందించిన ప్రత్యేక ప్రాజెక్టుల గురించి వెల్లడించారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేసిన ఘనత నరేంద్ర మోడీ సర్కారుదేనని అన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ నిర్ణయం తీసుకుందని నిర్మలా సీతారమన్ తెలిపారు. %ూశ్రీంశీ =ఋః% ఈ మూడు రాశులకు జన్మలో చూడని సంపద వస్తోంది బీబీనగర్‌లో ఎయిమ్స్

మిగతా 2




## శ్రీకారం

### 'తల్లికి వందనం' అమలు పై తాజా నిర్ణయం.. అర్హతలు ఖరారు..
### సంక్షేమం - కేటాయింపులు.. నిబంధనలు ఖరారు.. పథకాలకు నిధులు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ ప్రభుత్వం ఈ నెల 28న 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టనుంది. 23 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. బడ్జెట్ కసరత్తులో భాగంగా అధికారులతో ముఖ్య మంత్రి చంద్రబాబు కీలక సమావేశం నిర్వహించారు. ప్రాధాన్యతలను నిర్దేశించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు నిధులు పైన సూచనలు చేసారు. అందులో భాగంగా తల్లికి వందనం, రైతులకు అమలు చేయాల్సిన అన్నదాత సుఖీభవ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**సంక్షేమం - కేటాయింపులు :** ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పెండింగ్ హామీల

మిగతా 2

## ఏపీలో రెడ్ బుక్ లా తెలంగాణాలో

# పింక్ బుక్!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నిరంకుశ పాలన సాగిస్తుంది అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని కవిత ఫైరయ్యారు. జనగామలో మాట్లాడిన ఆమె తాము కూడా పింక్ బుక్ మెయింటైన్ చేస్తామని ఇంతకింత చెల్లిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఏపీలో రెడ్ బుక్ లా తెలంగాణలో పింక్ బుక్ మెయింటైన్ చేస్తామన్నారు.

**లెక్క చూస్తాం... వదిలిపెట్టం: ఎమ్మెల్సీ కవిత**

తమ కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతూ వేధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసిన ఆమె అధికారంలోకి వచ్చిన తర్వాత లెక్క చూసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. రాజ్యాంగాన్ని పట్టుకొని రాహుల్ గాంధీ తిరుగుతుంటారని, కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్నారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం

మిగతా 2

## పవన్ పర్యటనల వేళ నారా లోకేష్ తీర్థయాత్ర



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** మహా కుంభ మేళా 2025 వైభవంగా కొనసాగుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో పండగ వాతావరణం నెలకొంది. దేశం నలుమూలల నుంచీ వస్తోన్న కోట్లాది మంది భక్తులు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ వద్ద గంగా-యమున-సరస్వతి త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలను ఆచరిస్తోన్నారు. తమ మొక్కులు చెల్లించుకుంటోన్నారు. ఘాట్లన్నీ జనసంద్రం అవుతున్నాయి. కిందటి నెల 13వ తేదీన మహా కుంభమేళా ఆరంభమైన విషయం తెలిసిందే. 45 రోజుల పాటు అంటే ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగబోతోంది అతిపెద్ద ఆధ్యాత్మికోత్సవం. దేశ విదేశాల నుంచి కోట్లాదిమంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరిస్తోన్నారు. త్రివేణి సంగమం ఘాట్లన్నీ కూడా పోటెత్తాయి. మాఘ పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం నాడు ఏకంగా రెండు కోట్ల మంది భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించడం అంటే మాటలు కాదు. సాయంత్రం 6 గంటల వరకు 1.90 కోట్ల మంది భక్తులు స్నానాలను ఆచరించనట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా వెల్లడించింది. రాత్రి వరకూ మరో 10 లక్షల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేశారు. జనవరి 13వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ అంటే మంగళవారం వరకు 48 కోట్ల మంది భక్తులు పుణ్యస్నానాలను ఆచరించారు. భక్తల తాకిడిని దృష్టిలో ఉంచుకుని

మిగతా 2

### పట్టభద్రుల శాసన మండలి ఎన్నికలను

## సజావుగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ లకి ఎస్. పి లకు ఆదేశాలు జారి
### ఎన్నికల సాధారణ పరిశీలకులు కె .సునీత




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్ట భద్రుల శాసన మండలి ఎన్నికలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పటిష్టం చేయాలని ఎన్ని కల సాధారణ పరిశీల కులు కె .సునీత జిల్లా కలెక్టర్లను జిల్లా ఎస్పీలను ఆదేశించారు. గురువారం ఏలూరు కలెక్టర్ కార్యా లయం నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అల్లూరి సీతా రామరాజు తూర్పు

మిగతా 2

### కాపులపై జగన్

## రూటు మారింది



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. వరుస భేటీలను నిర్వహిస్తో న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే దిశగా కార్యాచరణకు సిద్ధమౌతున్నారు. జగన్ 2.0 అంటూ ఇటీవలే ప్రకటించారు జగన్. దీనికి అనుగుణంగా అడుగులు వేస్తోన్నారు. కాంగ్రెస్

మిగతా 2

### వంశీ అరెస్ట్ వెనుక

## కిడ్నాప్, బెదిరింపులు!



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసులు అరెస్ట్ చేసారు. గన్నవరం టీడీపీ కార్యాలయం పైన దాడి కేసులో వంశీ నిందితుడుగా ఉన్నారు. కూటమి అధికారం లోకి వచ్చిన తరువాత ఈ కేసులో వంశీ ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. కొన్ని నెలలుగా వంశీ అమెరికాలో ఉంటున్నారు. కాగా, హైదరాబాద్ లో రాయదుర్గం పోలీసు స్టేషన్ పరిధిలో ఈ ఉదయం విజయ వాడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడ నుంచి గన్నవరం

మిగతా 2

## మట్టి కోసం ముస్లింల స్మశానాన్నే తవ్వేసారు !



3

## 44 ముంపు గ్రామాల నిర్వాశితుల చెట్లకు నష్టపరిహారం ఇచ్చే బాధ్యత ఎవరిది



3

## ఎడిటర్ వాయిస్

# ఏకపక్ష చర్య

గత ఏడాది ఆగస్టులో మోడీ ప్రభుత్వం లోక్‌సభలో ప్రతిపాదించిన బిల్లులో 14 మార్పులు చేసినట్లు చెబుతున్నారు. అయితే, ఈ మార్పులన్నీ బిజెపి, ఎన్‌డిఎ కూటమిలోని పార్టీలు ప్రతిపాదించినవే కావడం గమనార్హం. జెపిసిలో ఆమోదం పొందడంతో బడ్జెట్ సమావేశాల్లోనే ఈ వివాదాస్పద బిల్లు మరోసారి పార్లమెంటుకు వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. నిజానికి, ఈ బిల్లు విషయంలో మోడి ప్రభుత్వం మొదటి నుండి ఏకపక్షంగానే వ్యవహరిస్తూ వచ్చింది. రాష్ట్రాల జాబితాల్లోకి వచ్చే భూముల అంశంలోకి కేంద్రం చొరబాటుకు ఈ బిల్లు వీలు కల్పిస్తోంది. ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులకు స్థానం కల్పించడం ద్వారా వక్ఫ్ ఆస్తులను తన పెత్తనం కిందకు తెచ్చుకోవాలన్న హిందూత్వ శక్తుల పన్నాగం దాగిఉంది. దీనిపై బిల్లును మోడీ ప్రభుత్వం రూపొందించింది. దీంతో భగ్గుమన్న ప్రతిపక్షాలు అప్పట్లో తీవ్ర స్థాయిలో స్పందించాయి. ఈ బిల్లు సమాఖ్య వాదానికి తూట్లు పొడుస్తోందని విమర్శించాయి. సిపిఎం ఎంపి కె. రాధాకృష్ణన్ కేంద్రం ప్రతిపాదించిన బిల్లు ఎలా రాజ్యాంగ వ్యతిరేకమో సోదాహరణంగా వివరించారు. రాజ్యాంగంలోని 25, 26, 27, 28, 29, 30 ఆర్టికల్లకు ఇది విరుద్ధమని చెప్పారు. బిల్లుతో వక్ఫ్‌బోర్డు నామినేటెడ్ బోర్డుగా మారుతుందని, భాగస్వామ్య పక్షాలతో ఎందుకు చర్చించలేదని నిలదీస్తే ప్రభుత్వం నుండి సమాధానం లేదు. ప్రతిపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వేరే గత్యంతరం లేని స్థితిలో మోడీ ప్రభుత్వం బిల్లును జెపిసికి నివేదించింది. నిష్పక్షపాతంగా చర్చ జరగాల్సిన జెపిసిలో కూడా సంఖ్యాబలాన్ని ఆసరాగా తీసుకుని ఒంటెత్తుపోకడలకు పోయింది. మూడు రోజుల క్రితం జరిగిన జెపిసి తొలి సమావేశంలోనే పదిమంది విపక్ష సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం ద్వారా జెపిసి తన ఏకపక్ష, పక్షపాత వైఖరిని స్పష్టం చేసిన జెపిసి ఛైర్మన్ ఆ తరువాత కూడా ఆ ధోరణినే కొనసాగించారు. నిర్దేశిత షెడ్యూల్‌ను ముందుకు మార్చడం, సమయం లేదంటూ సభ్యులందరికీ కనీసం మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకపోవడం, ప్రతిపక్షాల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా ఏకపక్షంగా, అధికార పక్ష సవరణలతో ఆమోదం పొందినట్లు ప్రకటించారు. ఢిల్లీ ఎన్నికల్లో ప్రజలను మత ప్రాతిపదికన విభజించడం ద్వారా లబ్ధి పొందాలన్న ఏకైక లక్ష్యంతో బిజెపి ఈ తరహా కపట విన్యాసాలకు పాల్పడుతోందన్న విమర్శలు వస్తున్నాయి. తాజా బిల్లు చట్ట రూపం దాల్చితే, ప్రస్తుతం ఉన్న కేంద్ర వక్ఫ్ కౌన్సిల్, రాష్ట్రాల వక్ఫ్‌బోర్డులు రద్దు కావడమో, నామమాత్రావ శిష్టంగా మిగిలిపోవడమో, పరిమితం కావడమో జరుగుతుంది. వివాదంలో ఉన్న భూమిని ప్రభుత్వం నియమించిన అధికారి తనిఖీ చేస్తారని, ఆయన ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తే, వక్ఫ్‌బోర్డుకు ఇక ఎటువంటి హక్కులు ఉండవని జెపిసి ఆమోదించిన సవరణల్లో పేర్కొన్నారు. ఏదైనా ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించడానికి ఇప్పటిదాకా వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాన్ని కూడా తొలగించారు. ప్రస్తుతం ముస్లిమేతరులు కూడా వక్ఫ్‌కు భూమిని విరాళంగా ఇవ్వవచ్చు. తాజా సవరణల ప్రకారం అటువంటి అవకాశం ఉండదు. భూమి ఇచ్చే వారు కనీసం ఐదేళ్లపాటు ఇస్లామిక్ మత పద్ధతుల ప్రకారం జీవించినట్లు నిరూపించుకోవాల్సి ఉంటుంది. ఇది ప్రజలకు ఉన్న మత హక్కును హరించడమే! సున్నితమైన ఈ అంశంపై విస్తృత చర్చల ప్రాతిపదికన కాకుండా మోడీ ప్రభుత్వం దుందుడుకుగా, ఏకపక్షంగా వ్యవహరిస్తుండటం దుర్మార్గం!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ఈరోజు చాలా పెద్ద గొప్ప దినం

అంటూ పరస్పర సుంకాలపై ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. అయితే ట్రంప్ పరస్పర సుంకాలను ఆవిష్కరించనున్నట్లు తెలుస్తోంది. తన తాజా సుంకాల ప్రణాళిక గురించి ఎలాంటి వివరాలు ఇవ్వకపోవడంతో ప్రపంచంలో అమెరికా దిగుమతులపై సుంకాలను వసూలు చేసే ప్రతీ దేశాన్ని లక్ష్యంగా చేసుకోవచ్చని తెలుస్తోంది. పరస్పర సుంకాలను విధించాలనే ట్రంప్ ప్రణాళికల మధ్య ఈ పోస్ట్ వచ్చింది. ఈ చర్య ప్రపంచ వాణిజ్యానికి మరింత అంతరాయం కలిగిస్తుందని భావిస్తున్నారు. భారత్, ఇతర ప్రధాన వాణిజ్య భాగస్వాములు నోటీసులోకి వచ్చే అవకాశం ఉంది. పరస్పర సుంకాలు విధించే దేశాల జాబితాను ట్రంప్ నేడు ప్రకటించే అవకాశం ఉంది. బుధవారం లేదా గురువారం నాటికి ఈ విధానంపై వివరణాత్మక ఉత్తర్వు జారీ చేయబడుతుందని ట్రంప్ ఇటీవల సూచించారు. ప్రధాని మోడీ రెండు రోజులు అమెరికా పర్యటనకు ముందు ట్రంప్ ఈ ప్రకటన చేశారు. భారత్ సుంకాల విధానాలపై ట్రంప్ పరిపాలన పదే పదే ఆందోళన వ్యక్తం చేసింది. అవి అమెరికా దిగుమతులకు ఆటంకం కలిగిస్తాయని, న్యాయమైన వాణిజ్యానికి ఆటంకం కలిగిస్తాయని వాదించింది.

అనేక దేశాలపై సుంకాలు విధించిన ట్రంప్

మెక్సికో, కెనడా నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం సుంకం, చైనా నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై అదనంగా 10 శాతం సుంకాన్ని డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ లేవనెత్తిన అక్రమ వలసలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా గురించి ఆందోళనలను పరిష్కరించడానికి మెక్సికో, కెనడా అంగీకరించిన తర్వాత, రిపబ్లికన్లు పొరుగు దేశాలపై సుంకాలు విధించడాన్ని మార్చి 1 వరకు వాయిదా వేశారు.

అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ

ప్రధాని నరేంద్ర మోడీ తన రెండు రోజుల ఫ్రాన్స్ పర్యటనను ముగించుకుని బుధవారం అమెరికా చేరుకున్నారని తెలిసిందే. జనవరి 20న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఆయనను కలిసిన నాల్గవ విదేశీ నాయకుడిగా ప్రధాని అమెరికా పర్యటన దౌత్యపరమైన సంబంధాలలో ఒక ముఖ్యమైన ఘట్టంగా నిలుస్తుంది. తన రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోడీ శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సంయుక్త విలేకరుల సమావేశంతో సహా ట్రంప్ తో ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, రక్షణ, వ్యూహాత్మక సహకారం వంటి అనేక అంశాలు వారి సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## మూడో ప్రపంచ యుద్ధానికి పుతిన్ ప్లాన్

పేర్కొంది. **రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చొరవ తర్వాత రష్యా, ఉక్రెయిన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ నిఘా నివేదిక రావడం గమనార్హం. ఈ శాంతి ఒప్పందం పుతిన్ కు విజయంగా మారుతుందని విశ్లేషకులు భయపడుతున్నారు. డొనాల్డ్ ట్రంప్ పదే పదే యూరప్ భద్రతను అమెరికాకు భారంగా చిత్రీకరించి.. పుతిన్ నాటో అంతర్గత చీలికను సద్వినియోగం చేసుకునేలా చేశారు.

**నాటోకు వ్యతిరేకంగా సిద్ధమవుతోన్న రష్యా :** డెన్మార్క్ డిఫెన్స్ ఇంటెలిజెన్స్ సర్వీస్ చేసిన రహస్య అంచనా ప్రకారం.. రష్యా పశ్చిమ దేశాలతో వివాదంలో ఉందని, నాటోకి వ్యతిరేకంగా యుద్ధానికి సిద్ధమవుతోందని పేర్కొంది. అటువంటి యుద్ధం ప్రారంభించాలనే దానిపై ఎటువంటి నిర్ణయం తీసుకోనప్పటికీ.. అవసరమైతే అలా యుద్ధం చేయగల సామర్థ్యాన్ని రష్యా పెంచుకుంటోంది.

**సామర్థ్యాన్ని పెంచుకున్న రష్యా :** నాటోను సైనికపరంగా, రాజకీయంగా బలహీనపరచాలని పుతిన్ భావిస్తే ముప్పు మరింత ఎక్కువగా ఉంటుందని నిఘా నివేదిక అంచనా వేసింది. పుతిన్ తన సాయుధ దళాల పునర్నిర్మాణం, సంస్కరణలను పెద్ద ఎత్తున ప్రారంభించారని డానిష్ నిఘా సంస్థ హెచ్చరించింది. రష్యా ఇప్పటికే ఆయుధాల ఆధునీకరణ, సైనిక ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల ద్వారా తన సైనిక సామర్థ్యాన్ని పెంచుకుందని పేర్కొంది.

**ఆరు నెలల్లో యుద్ధం ప్రారంభం కావచ్చు :** ఉక్రెయిన్ లో యుద్ధం ఆగిపోతే లేదా ముగిస్తే.. రష్యా అధ్యక్షుడు నాటోను లక్ష్యంగా చేసుకుంటారని నిఘా నివేదిక హెచ్చరించింది. అటువంటి పరిస్థితిలో పుతిన్ ఆరు నెలల్లో పొరుగు దేశంతో యుద్ధం చేయవచ్చు. గతంలో సోవియట్ యూనియన్ లో భాగంగా ఉన్న జార్జియా, మోల్డోవా దేశాలు ఇప్పటికీ ప్రమాదంలో ఉన్నాయి. రెండేళ్లలో రష్యా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ బాల్టిక్ రాష్ట్రాలు, నాటో దేశాలకు ముప్పును కలిగిస్తుందని నివేదిక పేర్కొంది. అమెరికా జోక్యం చేసుకోకపోతే 5ఏళ్ల లోపులోనే యూరప్ లో ప్రపంచ యుద్ధం జరిగే ప్రమాదం ఉందని పేర్కొంది.

## మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన

సేవ చేయడం గౌరవంగా ఉందని ఈ సందర్భంగా బీరేన్ సింగ్ పేర్కొన్నారు. బీరేన్ సింగ్ వెంట బీజేపీ అధ్యక్షురాలు ఎ శారద, బీజేపీ ఈశాన్య మణిపూర్ ఇంఛార్జ్ సంబిత్ పాత్ర, మరో 19 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. గత కొంత కాలంగా మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న హింసాత్మక ఘటనలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బీరేన్ సింగ్ రాజీనామా చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఇలావుండగా, కాంగ్రెస్ పార్టీ బీరేన్ సింగ్‌పై ఫిబ్రవరి 10 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో అవిశ్వాస తీర్మానానికి సిద్ధమైంది. ఈ క్రమంలోనే బీరేన్ సింగ్ ఫిబ్రవరి 8న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, పలువురు అగ్రనేతలు కలిశారు. అగ్రనేతల భేటీ అనంతరం బీరేన్ సింగ్ రాజీనామా నిర్ణయం తీసుకున్నారు. దాదాపు గత రెండున్నరేళ్ల నుంచి మణిపూర్ రాష్ట్రంలో మెజార్టీ మైటీ, మైనారిటీ కుకీ వర్గం మధ్య ఘర్షణ జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికీ అప్పుడప్పుడు ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటి వరకు జరిగిన హింసాత్మక ఘటనల్లో 250 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి సీఎం బీరేన్ సింగ్ పై ప్రతిపక్షాలతోపాటు బీజేపీలోనూ కొంత అసమ్మతి నెలకొంది.

## ఏమిచ్చామా..?

ఏర్పాటు చేశామని కేంద్రమంత్రి తెలిపారు. తెలంగాణలో రైల్వే అభివృద్ధికి రూ. 5337 కోట్లు కేటాయించామని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో 2605 కిలోమీటర్ల జాతీయ రహదారులు వేశామని నిర్మలా సీతారామన్ తెలిపారు. వరంగల్‌లో పీఎం మిత్ర కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమ్మక్క-సారక్క గిరిజన యూనివర్సిటీని కూడా ఏర్పాటు చేసినట్లు కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. తెలంగాణకు కొత్తగా ఐదు వందేభారత్ రైళ్లను కేటాయించినట్లు చెప్పారు. పీఎం ఆవాస్ యోజన కింద 2 లక్షల ఇళ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణలో 1.2 లక్షల జన్ ధన్ యోజన ఖాతాలు తెరిచామని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. తెలంగాణలోని 9 వెనుకబడిన జిల్లాలకు ఒక్కో జిల్లాకు 50 కోట్ల చొప్పున కేటాయించినట్లు కేంద్రమంత్రి తెలిపారు. అంతేగాక, రామగుండంలో ఎరువుల ఫ్యాక్టరీని పునర్ ప్రారంభించింది కూడా మోడీ ప్రభుత్వమేనని చెప్పారు. నిర్మలా సీతారామన్ ప్రసంగిస్తుండగా.. బీజేపీ ఎంపీలు హర్షం వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు.

## పింక్ బుక్!

చేశారు. సోషల్ మీడియాలో చిన్న పోస్ట్ పెట్టినా కేసులు పెడుతున్నారని చెప్పారు.

**బీసీ రిజర్వేషన్ బిల్లుపై కవిత వ్యాఖ్యలు**

తాము కూడా అన్ని లెక్కలు పక్కాగా రాసుకుంటామని, అందరి లెక్కలు కచ్చితంగా తేలుస్తామని ఆమె తెలిపారు. ఇక బీసీ బిల్లును ఆమోదించి కేంద్రానికి పంపించామని చేతులు దులుపుకుంటే సరిపోదని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు చేశారు. విద్యలో 46శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఒక బిల్లు, ఉద్యోగాలలో 46% రిజర్వేషన్లు కల్పిస్తూ మరొక బిల్లు, స్థానిక ఎన్నికలలో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఇంకొక బిల్లు పెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

కాంగ్రెస్ బీసీ బిల్లు విషయంలో ఇలా చేస్తుందని సమాచారం

ఇచ్చిన హామీ ప్రకారం రాజకీయ రంగంలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆమె పేర్కొన్నారు. బిల్లు పెట్టిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేస్తేనే ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధ్యమవుతాయని, కానీ జాప్యం చేస్తే ఇతరులు కోర్టుకు వెళ్లే అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవాలని ప్రభుత్వం చూస్తున్నట్టు తమకు నిర్దిష్టమైన సమాచారం ఉందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు.

కాంగ్రెస్ ధోకేబాజ్ పార్టీ

ఇక రాష్ట్రంలో కుల సర్వే ను ఉద్దేశించి సీరియస్ అయిన ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ ధోకేబాజ్ పార్టీ అంటూ మండిపడ్డారు 15 రోజులు కాకుండా నెల రోజులు పాటు మళ్ళీ కుల సర్వేకు అవకాశం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. రీసర్వే పైన ప్రభుత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఎమ్మెల్సీ కవిత ఈ సందర్భంగా అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కొత్త ఆర్థిక సంవత్సరంలో

అమలు దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రానున్న ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరం లో ఈ పథకాలు అమలుకు నిర్ణయించారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం మే నెల నుంచి మూడు విడతల్లో చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. ఇందు కోసం పీఎం కిసన్ పథకం తరహాలో అమలు చేసేలా కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. ఇక, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పైన ఒక నిర్ణయానికి వచ్చారు. ఇప్పటికే అధికారులు ఈ పథకం నిర్వహణ భారం.. తీసుకోవాల్సిన చర్యల పైన ప్రభు త్వానికి నివేదిక సమర్పించారు.

**నిబంధనలు ఖరారు :** ఇక, కీలమైన అమ్మఒడి పథకం అమలు పైన తాజాగా కసరత్తు మొదలైంది. ఈ ఏడాది జూన్ లో విద్యా సంవత్సరం ప్రారంభం సమయంలో ఈ పథకం కింద అర్హులైన తల్లుల ఖాతాల్లో నిధులు జమ చేయనుంది. 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో దాదాపు 81 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే ఇందులో ప్రాథమికంగా 69.16లక్షల మంది ఈ పథకానికి అర్హులుగా విద్యాశాఖ లెక్క తేల్చింది. ఇక, ఈ పథకం అమలు కోసం దాదాపు రూ 10,300 కోట్లు అవసరమని అధికారులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. ఈ మేరకు ప్రస్తుత బడ్జెట్ తయారీ లో ప్రతిపాదనలు చేసేలా నిర్ణయం తీసుకున్నారు. ఒకే విడతలో అమ్మఒడి పథకం కింద జూన్ లో నిధులు విడుదలకు సూత్ర ప్రాయంగా నిర్ణయించారు.

**పథకాలకు నిధులు :** తల్లికి వందనం పథకం అమలు కోసం విద్యార్థులకు 75 శాతం హాజరు నిబంధన కొనసాగనుంది. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపు లు చేయడం సర్కారుకు సవాల్‌గా మారింది. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారుల కు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు. దీంతో, మహిళలు - రైతులకు ఇచ్చిన హామీలకు ఈ బడ్జెట్ లో చేసే కేటాయింపులు ఏంటనేది ఇప్పుడు ఆసక్తి కరంగా మారుతోంది. అయితే, ప్రతీ మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని ఇచ్చిన హామీ అమలు విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనేది బడ్జెట్ లో స్పష్టత రానుంది.

కరకట్ట ఇంటికి గుర్తింపు ఇచ్చుకున్న చంద్రబాబు.. ? జీవో జారీ..!

ఏపీలో సీఎం చంద్రబాబు ప్రస్తుతం నివసిస్తున్న ఉండవల్లి కరకట్ట ఇంటి వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. కృష్ణానది ఎఫ్ టీఎల్ పరిధిని అతిక్రమించి ఈ ప్రైవేటు నిర్మాణం చేపట్టారంటూ గతంలో దీనిపై వివాదం తలెత్తింది. పారిశ్రామికవేత్త లింగమేనని రమేశ్ కు చెందిన ఈ నివాసం నిర్మాణంలో ఉల్లంఘనలు ఉన్నాయంటూ గతంలో వైసీపీ ప్రభుత్వం చర్యలకు దిగింది. దీంతో రమేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు ఇప్పటికీ పెండింగ్ లోనే ఉంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం సీఎంగా ఉన్న చంద్రబాబు నివసిస్తున్న ఉండవల్లి కరకట్ట ఇంటిని గతంలో వైసీపీ హయాంలో విపక్ష నేతగా ఉండగా కూడా ఆయన అధికారిక నివాసంగా గుర్తించారు. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి వాణీ మోహన్ ఉత్తర్వులు ఇచ్చారు. 2019 జూన్ 13 నుంచి 2024 జూన్ 11 మధ్య ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు అధికారిక నివాసంగా దీన్ని గుర్తిస్తున్నట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉన్నందున తుది ఉత్తర్వులకు లోబడి ఈ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు జీవోలో వెల్లడించారు. గతంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా చంద్రబాబు ఉండవల్లిలోని కృష్ణానది కరకట్టపై ఉన్న ఈ ఇంటిని లింగమనేని రమేశ్ నుంచి తీసుకున్నారు. అయితే వీరిద్దరి మధ్య లీజు ఉందా లేదా అనేది తెలియదు. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇంటి పక్కనే ఉన్న ప్రజా వేదికను నిబంధనల ఉల్లంఘించి నిర్మించారని గుర్తించిన అధికారులు... అప్పటి సీఎం జగన్ ఆదేశాలతో కూల్చేశారు. అనంతరం చంద్రబాబు ఇంటిని కూడా కూల్చేందుకు సిద్ధమయ్యారు. దీంతో దీని యజమాని లింగమనేని రమేశ్ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో కోర్టు స్టే ఇచ్చింది. అదే సమయంలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఈ ఇంటిని అధికారిక నివాసంగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరినా పట్టించుకోలేదు. ఇప్పుడు చంద్రబాబు తన ప్రభుత్వంలో అధికారులతో ఈ గుర్తింపు ఇప్పించుకున్నారు.

## పవన్ పర్యటనల వేళ నారా లోకేష్ తీర్థయాత్ర

ప్రయాగ్‌రాజ్, త్రివేణి సంగమం ఘాట్లన్నింటినీ నో వెహికల్ జోన్‌గా ప్రకటించింది ప్రభుత్వం. ఘాట్లకు వెళ్లే మార్గాలన్నింట్లో వాహనాల రాకపోకలను నిషేధించింది. కాగా- ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగస్వామ్యులు కానున్నారు ఏపీ మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఆయన భార్య బ్రాహ్మణి. ఈ నెల 17వ తేదీన ప్రయాగ్‌రాజ్‌కు బయలుదేరి వెళ్లనున్నారు నారా లోకేష్ దంపతులు. మహా కుంభమేళాలో భాగంగా త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించనున్నారు. అనంతరం వారాణశికి బయలుదేరి వెళ్లనున్నారు. కాశీ క్షేత్రపాలకుడైన మహా కాలభైరవేశ్వరుడి ఆలయాన్ని సందర్శిస్తారు. ఆ తరువాత కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకుంటారు. విశ్వనాథుడి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొననున్నారు. వారణాశి ఘాట్‌లను సందర్శించి, గంగా హారతిలో పాల్గొనే అవకాశం ఉంది. కాగా- ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఆలయ సందర్శన కార్యక్రమాన్ని చేపట్టిన విషయం తెలిసిందే. మాఘ పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆయన ఆలయ దర్శనానికి శ్రీకారం చుట్టారు. కేరళలోని అగస్త్యేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించారు. కుమారుడు అకీరా నందన్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

## రూటు మారింది

పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్.. వైఎస్ఆర్సీపీలో చేరడం మరింత ఊపునిచ్చినట్టయింది. కాంగ్రెస్‌కు చెందిన మరికొందరు సీనియర్లు వైసీపీ కండువా కప్పుకొంటారనే ప్రచారం సైతం జరుగుతోంది. ఈ పరిస్థితుల మధ్య జగన్ మరోసారి సీనియర్ నాయకులతో భేటీ అయ్యారు. పలు అంశాలపై వారితో చర్చించారు. చంద్రబాబు- పవన్ కల్యాణ్ ప్రభుత్వంపై రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతోందని గుర్తు చేశారు. చంద్రబాబు మోసాలను ప్రజల్లో మరింత ఎండగట్టాలంటూ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో వరుస సమావేశాలను నిర్వహిస్తోన్నారు జగన్. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన వైసీపీ ఎంపిటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, ఇతర స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలతో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారికి దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో కొత్త నియామకాలతోనూ దూసుకెళ్తోన్నారు వైఎస్ జగన్. కాపు సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రులకు పార్టీలో కీలక పదవులను ఇచ్చారు. మాజీ మంత్రి కురసాల కన్నబాబుకు ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్ బాధ్యతలను అప్పగించారు. గతంలో విజయసాయి రెడ్డి ఈ స్థానంలో పని చేసిన విషయం తెలిసిందే. సాయిరెడ్డి వైఎస్ఆర్సీపీకి రాజీనామా చేయడం, రాజకీయాల నుంచి తప్పుకోవడం వల్ల ఈ స్థానం ఖాళీ అయింది. దీన్ని కాపు సామాజిక వర్గ నేతతో భర్తీ చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జగన్‌కు అత్యంత నమ్మకస్తుల్లో ఒకడిగా పేరున్న కురసాల కన్నబాబుకు ఈ బాధ్యతలను అప్పగించారు. కాకినాడ జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడిగా మరో మాజీ మంత్రి దాడిశెట్టి రాజాను అపాయింట్ చేశారు జగన్. ఇప్పటివరకు ఈ స్థానంలో కురసాల కన్నబాబు పని చేశారు. ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్‌గా నియమించడంతో కన్నబాబు.. పార్టీ జిల్లా అధ్యక్ష స్థానం నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. ఫలితంగా- ఈ స్థానాన్ని దాడిశెట్టి రాజాతో భర్తీ చేశారు.

## కిడ్నాప్, బెదిరింపులు!

తరలిస్తున్నారు. అయితే, టీడీపీ కార్యాలయం పై కేసులో కాకుండా.. మరో కేసులో అదుపులోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి గన్నవరం ఎమ్మెల్యేగా గెలుపొందిన వల్లభనేని వంశీ ఆ తరువాత వైసీపీకి దగ్గరయ్యారు. చంద్రబాబు కుటుంబ సభ్యుల పైన వంశీ అనుచిత కేసులు చేసారు. 2024 ఎన్నికల్లో గన్నవరం నుంచి వైసీపీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన వంశీ ఓడిపోయారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో గన్నవరం టీడీపీ కార్యాలయం పైన దాడి చేసులో నిందితుడుగా వంశీ ఉన్నారు. కాగా, ఈ కేసులో హైకోర్టులో వంశీ ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేసారు. ఈ మధ్య కాలంలోనే టీడీపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేషన్ తాను ఇచ్చిన ఫిర్యాదు పైన ఇచ్చిన స్టేట్మెంట్ కొత్త చర్చకు కారణమైంది. ఇదే సమయంలో వంశీ పైన అక్రమంగా ఇసుక తవ్వకాల పైన కేసులు ఉన్నాయి. టీడీపీ ఆఫీసు పైన దాడి కేసులో హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉందని.. ఎలా అరెస్ట్ చేస్తారని పోలీసులను వంశీ ప్రశ్నించారు. అయితే, టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో కాదని.. మట్టి త్రవ్వకాల పైన కేసు ఉందని..అందులో అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ అరెస్ట్ ఏ కేసులో జరిగిందనేదీ మాత్రం పోలీసులు ఇంకా వెల్లడించలేదు. విజయవాడ కు తరలిస్తున్న పోలీసులు అక్కడ పూర్తి వివరాలు వెల్లడించే అవకాశం కనిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వంశీని అరెస్ట్ చేయాలంటూ టీడీపీ కేడర్ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తోంది. కాగా, ఇప్పుడు వంశీని అరెస్ట్ చేసిన పోలీసులు ఈ మధ్నాహ్నం పూర్తి వివరాలు వెల్లడించనున్నారు. కాగా, ఈ అరెస్ట్ వెనుక మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. టీడీపీ కార్యాలయం పై దాడి కేసు ను తాజాగా సత్యవర్ధన్ వెనక్కు తీసుకున్నారు. అయితే.. సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించారని వంశీతో పాటుగా మరో అయిదుగురు పైన కేసు నమోదైంది. దీంతో, వంశీ తో సహా మరో ఐదుగురు పైన నమోదైన కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. సత్యవర్ధన్ ను పోలీసులు విచారించగా.. ఇచ్చిన సమాచారం ఆధారంగా వంశీ పైన కేసు నమోదు చేసి.. హైదరాబాద్ లో అరెస్ట్ చేసినట్లు సమాచారం.

వంశీ అరెస్ట్ తో రూటు మార్చిన వైసీపీ నేతలు..!!

వల్లభనేని వంశీ అరెస్ట్ రాష్ట్రంలో సంచలనంగా మారుతోంది. వంశీ అరెస్ట్ తో వైసీపీ నేతలు ఏపీ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తున్నారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే ఈ అరెస్ట్ జరిగిందని పార్టీ నేత లు విమర్శిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి వంశీని వేధిస్తున్నారని... కోర్టుకు వెళ్లి రక్షణ పొందుతున్నారని చెప్పుకొచ్చారు. ఇప్పుడు వంశీ పైన రాజకీయంగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో మరో కీలక నిర్ణయం తీసుకున్నారు.

పోలీసుల విచారణ

వంశీ అరెస్ట్ వ్యవహారం కొత్త మలుపులు తీసుకుంటోంది. వంశీ అరెస్ట్ చేసిన పోలీసులు సుదీర్ఘంగా విచారణ చేస్తున్నారు. అటు గన్నవరం టీడీపీ కార్యాలయం పై దాడి కేసులో 35 మందిని కోర్టు ముందస్తు బెయిల్ రద్దు చేసింది. వంశీ అరెస్ట్ తో ఉమ్మడి క్రిష్ణా జిల్లా వైసీపీ నేతలను హౌస్ అరెస్ట్ చేసారు. ఇక, స్టేషన్ వద్ద తన భర్తను ఎందుకు అరెస్ట్ చేశారో చెప్పడం లేదని వంశీ భార్య పంకజశ్రీ ఆందోళన వ్యక్తం చేసారు. పోలీసులు వివరాలు ఏమీ చెప్పడంలేదని.. లోపల ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. ఏ కేసులో అరెస్ట్ చేశారో చెప్పడం లేదని.. ఎఫ్ఆర్ కాపీ కూడా ఇవ్వడం లేదని వంశీ భార్య ఆవేదన వ్యక్తం చేసారు.

వంశీ సతీమణి ఆందోళన

తన భర్తను చూసేందుకు లోపలికి పంపాలని పంకజశ్రీ కోరారు. వల్లభనేని వంశీని అక్రమంగా అరెస్ట్ చేశారని అంబటి రాంబాబు ఆరోపించారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసేందుకు డీజీపీ అపాయింట్‌మెంట్ కోరగా, ఆయన మమ్మల్ని రమ్మని చెప్పి కలవకుండా అవమానపరిచారని పేర్కొన్నారు. వంశీని ఎందుకు అరెస్ట్ చేశారో అర్థం కావడం లేదన్నారు. తప్పుడు కేసు పెట్టి ఇరికించారని విమర్శించారు. వంశీ టీడీపీ నుంచి వైయస్ఆర్సీపీలోకి రావడం వల్ల చంద్రబాబు, లోకేష్‌లు కక్ష గట్టారని ఆరోపించారు. ఎన్నోసార్లు అరెస్ట్ చేయాలని ప్రయత్నించినా వంశీ కోర్టుకు వెళ్లి ప్రొటక్షన్ తెచ్చుకున్నారని గుర్తు చేసారు. ఇవాళ అక్రమ కేసులో వంశీని అరెస్టు చేశారని అంబటి ఆరోపించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత డీజీపీపై ఉందన్నారు.

అరెస్ట్ చెల్లదు

సుప్రీంకోర్టు నిబంధనలను పోలీసులు పాటించడం లేదని వంశీ తరఫు లాయర్ చిరంజీవి అన్నారు. వల్లభనేని వంశీ అరెస్ట్ చెల్లదని.. ఆయనను కావాలనే అరెస్ట్ చేశారన్నారు. ఏం కేసులు పెట్టారో తెలియటం లేదన్నారు. పోలీస్ స్టేషన్‌లో వంశీ లేరని అబద్ధాలు చెబుతున్నారు, ఎవరు ఫిర్యాదు చేశారని ప్రశ్నించారు. కేసు ఎందుకు పెట్టారో చెప్పడం లేదన్నారు. వంశీ లాయర్‌నని చెప్పినా లోపలకి అనుమతించడం లేదని వివరించారు. పూర్తిగా రెడ్ బుక్ రాజ్యాంగం ఏపీలో నడుస్తోందని వ్యాఖ్యానించారు. వంశీ చాలా ధైర్యంగా ఉన్నారని చెప్పారు. తప్పుడు కేసులతో వంశీని ఎవరూ ఏం చేయలేరని అడ్వకేట్ చిరంజీవి పేర్కొన్నారు.

## సజావుగా నిర్వహించాలి

గోదావరి, కాకినాడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు ఎస్పీలకు శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు అంశా లను సమీక్షించారు. వనరబుల్ పోలింగ్ కేంద్రాలు, సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలు బందోబస్తు ప్లాన్, మానవ వనరులు అందుబాటు వనరబుల్ లొకేషన్లో పోలింగ్ కేంద్రాల మ్యాపు లు రూట్, జోనల్ మ్యాపులు చిత్రీకరణ కంట్రోల్ రూమ్ ఏర్పాటు, తాసిల్దార్లీ ఉప తాసిల్దార్లు ను ప్రోసిడింగ్ అధికా రులుగా నియామకాలు, బ్యాంకు ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా ఇతర సిబ్బందిని ఇతర పోలింగ్ సిబ్బంది నియామకాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కంట్రోల్ రూముల సెల్ నెంబర్లు ఇతర కార్యక్ర మాలకు నిర్వహణకు సంబంధించిన ఫోన్ నెంబర్లు ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలును ఉ ల్లంగించినలపై బృందాలు చేసిన ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు పరిష్కరించాలన్నా రు. పోలింగ్ సిబ్బందికి మరియు సూక్ష్మ పరిశీలనకు రెండు ధపాలుగా శిక్షణ కార్యక్రమాలు ఖచ్చితంగా నిర్వ హించాలన్నారుజిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 64,471 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో 37,114 మంది పురుష లు,27,355 మంది స్త్రీలు ఇద్దరు ట్రాన్స్ జెండర్స్ ఉన్నారన్నారు. వీరు ఓటు హక్కును సద్విని యోగం చేసుకునేందుకు వీలుగా 95 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలింగ్ సిబ్బందికి సూక్ష్మ పరి శీలకులకు మొదటి దశ ట్రైనింగ్ ఈనెల 17వ తేదీన రెండో దశ ఈనెల 20వ తేదీన నిర్వహించ నున్నట్లు తెలిపారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ఫిబ్రవరి/14/2025

www.viswamvoice.com



## అందరివాడు పేరాబత్తుల రాజశేఖర్

### కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ





**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్ :** కూటమి తరపున శాసనమండలికి పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ సౌమ్యుడని, నిస్వార్ధంగా ప్రజలకు సేవ చేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి కాబట్టి ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ మొదటి ప్రాధాన్యత ఓటు ఆయనకు వేసి గెలిపించాలని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ పేర్కొన్నారు. రమణయ్యపేటలో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరు గుర్తించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నోటిఫికేషన్ విడుదల చేసి 16,437 ఉపాధ్యాయులను నియమించనుందని అన్నారు. కాకినాడ గ్రామీణ నియోజకవర్గ అభివృద్ధికి ఒక ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని అన్నారు. స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అన్నారు. గ్రామంలో కోటి యాభై లక్షల రూపాయలతో మంచినీటి సౌకర్యాన్ని కల్పించనున్నట్లు తెలిపారు. పిఠాపురం రోడ్డు- పనసపాడు లింకు రోడ్డును అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఏపీఎస్పీ జిల్లా పరిషత్ పాఠశాలను కోటి రూపాయలతో అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు . ఉపాధి హామీ పథకం నిధులతో రెండు కోట్ల రూపాయలతో త్వరలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధిని గుర్తించి పేరాబత్తుల రాజశేఖర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే నానాజీ కోరారు. మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పంతం నానాజీని ,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వాసిరెడ్డి యేసుదాసు, సీతయ్య దొర, శ్రీనివాస బాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, నగరపాలక సంస్థ మాజీ వైస్ చైర్మన్ కాలా సత్తిబాబు, నాగమణి, బిజెపి నాయకులు రంబాల వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు మాదారపు తాతాజీ, పుల్ల శ్రీరాములు, కప్పల రాజు, తాటికాయల వీరబాబు, కెవిపి బాలాజీ, మహిళలు, గ్రాడ్యుయేట్స్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### 44 ముంపు గ్రామాల నిర్వాశితుల చెట్లకు

## నష్టపరిహారం ఇచ్చే బాధ్యత ఎవరిది





**దేవిపట్నం, విశ్వంవాయిస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా దేవిపట్నం మండలం నందు గల పంచాయితీలు మంటూరు,పూడిపల్లి,చిన్నరమణయ్య పేట, దేవిపట్నం, తున్నూరు, కొండమొదలు పంచాయితీలో గల గిరిజన గ్రామాలు పోలవరం నిర్వసిత గ్రామలలో నిర్వాసిత రైతులయొక్క పోలముల లో గల వృక్ష సంపద, గ్రామలలో గల ఇంటి వద్ద వృక్షసంపదను, పోలవరం ప్రాజెక్ట్ భూ సేకరణలో భాగంగా ఎల్ఎంసి యూనిట్ -1 వారు, ఆంధ్ర ప్రదేశ్ అటవీశాఖ వారు దేవిపట్నం రెవెన్యూ శాఖ వార్లు ఉమ్మడి పర్యవేక్షణ ప్లాన్‌గా సర్వేలు జరిపి నిర్వాసితులకు చెట్లకు నష్టపరిహారం చెల్లించుటకు సర్వే లిస్టులలో పేర్లు నమోదు చేసినారు. సదరు ప్రాజక్టు పరిదిలో గల వృక్ష సంపదకు నేటికీ ఎల్ఎంసి యూనిట్-1 వారు ఒక్క నయా పైసా కూడా చెల్లించియుండలేదు. సదరు వృక్ష సంపద గల రైతులు -ప్రజలు అయిన గిరిజనులు, గిరిజనేతర్లు సంపద ఉన్న ప్రదేశలను విడిచి వేరు వేరు ప్రాంతములలో ఆర్ & ఆర్ కాలనీలలో ఉండుట వలన, సదరు వృక్ష సంపదను మైదాన ప్రాతం (కలపవ్యాపార్లు) పోగాకు బ్యారన్ రైతులుకు - ఇటక బట్టీల యజమానులకు" కొంత సరుకు కొనుగోలు ద్యారాను కొంత కలప దొంగతనంగాను ట్రాక్టర్లు, బోలోరో వ్యాన్లులలో తరలించుకు పోతున్నారు. 2025 సంవత్సరములో జనవరి, పిబ్రవరి, మార్చి, ఏప్రియల్ మొదలైన నాలుగు నెలలో "మైదాన ప్రాంతాల్లో గల ఇటుక బట్టిలు పోగాకు బేరన్ లకు కలప అత్యవసరం కాబట్టి పుల్లవ్యాపార్లు ప్రాజెక్టు ప్రాంతములో గల కలప పై కన్నేసి తరలించి పోవుటకు సిద్దపడుతున్నారు, గిరిజనప్రాంతము నుండి అనుమతి లేకుండా పుల్లను మైదాన ప్రాంతమునకు దొంగ రవాణా జరిపి గిరిజన, అటవీ రెవెన్యూ చట్టాలు ప్రకారం న్యాయం కొరకు జనసేన పార్టీ తరుపున జనసైనికులు పోరాటం జరిపి నిర్వసిత రైతులకు న్యాయం చేస్తామని ఎల్ఎంసి యూనిట్ -1 రాజమండ్రి వారి ద్వారా చెట్లకు నష్టపరిహారం ఇప్పించుటకు మన నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి దృష్టికి తీసుకువెళ్లి ప్రతి నిర్వసిత రైతులకు న్యాయం చేస్తామని జనసేన అధ్యక్షులు రాయుడు తెలియచేసారు.

## ఆదివాసి ప్రజలపై మరణకాండ ఆపాలి

**ఆపరేషన్ కగార్ ని బెషారు ఎత్తుగా నిలిపి వేయాలి**

**బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయ విచారణ జరిపించాలి**

**మోడీ పాలన ప్రజల కోసమా.. కార్పొరేట్ల కోసమా..? : వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశంలోని అడివి ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడానికి ఆపరేషన్ కగార్ పేరుతో గిరిజనుల అడవి ప్రాంతాల నుంచి వెళ్ళగొట్టడానికి దేశ పౌరులైన గిరిజనులు చంపడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా రాజమహేంద్రవరం గొకవరం బస్టాండ్ అంబేద్కర్ బొమ్మ సెంటర్లో వివిధ వామపక్ష పార్టీల ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా ఆందోళనకారులు పెద్ద ఎత్తున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు,ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ దేశ సంపదను సామ్రాజ్యవాదులకు కట్టు పెట్టేందుకు దేశ ప్రజలను ఆపరేషన్ కగార్ పేరుతో వేల మందిని హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు,మోడీ పాలన ప్రజల కోసమా కార్పొరేట్ల కోసమా అని కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించారు, ప్రస్తుతం బీజాపూర్ లో కొనసాగుతున్న మానవహోమాన్ని ఆపివేయాలి చతిస్గడ్ రాష్ట్రంలో బిజెపి నేతంలో ప్రభుత్వం ఏర్పడి నుండి ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీలపై, మావోయిస్టులపై భారీ ఎత్తున అత్యాకాండ ఎడతెరిపి లేకుండా కొనసాగుతోంది ఈ హత్యాకాండ స్వయంగా కేంద్ర హెూంమంత్రి ప్రోత్సాహంతో దేశ రాజ్యాంగాన్ని, చట్టాలకు వ్యతిరేకంగా సాగుతుంది దేశ పౌరులపై వేలాది మంది పోలీసు బలగాలు తో డ్రోన్లు, వైమానిక దళాలతో సాగుతున్న కగార్ ఆపరేషన్ పేరిట వందలాది అమాయక ఆదివాసీలను కిరాతకముగా పొట్టన పెట్టుకుంటు కోవడాన్ని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, హక్కుల సంఘాలుగా, తీవ్రంగా ఖండిస్తున్నాం,ఈ అమానుష కిరాచక అత్యాకాండను భారత రాష్ట్రపతి అడ్డుకోవాలని, బూటక ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపించాలని కోరారు.మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశ ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు.ఈ హత్య కాండను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు.సిపిఐ నాయకులు టీ.నాగేశ్వరరావు, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పి లావణ్య, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు పి నాగేశ్వరరావు, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కే అప్పారావు,పికే ఎస్ జిల్లా నాయకులు పి సుబ్బారావు, తదితరులు ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మట్టి కోసం ముస్లింల స్మశానాన్నే తవ్వేసారు !

**ఐదేళ్లలోని ఐదుగురు ముస్లి మృత శకలాలు మాయం... రాత్రి మట్టి తవ్వకాల్లో సరిహద్దులు తెలియక పొరపాటు**

**మృతదేహాలు కోసం ముస్లిం బంధువుల ఆందోళన.. మట్టి తవ్విన 65 మట్టి గుట్టల్లో శవాలకు వెదుకులాట**

**కార్యాచరణకు బుధవారం మొదలు కానున్న ప్రయత్నాలు.. స్మశాన వాటికకు ప్రహారీ ఉంటే తప్పిదం జరిగేది కాదు**



**శంఖవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రైత్వారీ కొండపోడు సాగు భూమి అనుకొని గ్రహపాటో, పొరపాటో ... చీకట్లో సరిహద్దులు తెలియక మట్టి కోసం ఏకంగా స్మశాన వాటికనే తవ్వేశారు. దాంతో ఐదేళ్ల కాలంలోని తమ ముస్లిం సోదరుల మృతదేహాల పరిస్థితి ఏంటని వారి బంధువుల్లో ఆందోళన నెలకొంది. మృత దేహాల శకలాలైనా ఇప్పించడంటూ ముస్లిం పెద్దలు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని సర్వే నెం. 76 లో కొన్ని సెంట్ల ముస్లింల శ్మసానం ఉంది. దీనిని ఐదేళ్ళ క్రితం ప్రస్తుతం మండల ప్రజా సేవ దుకాణాల సముదాయపు నేలను నింపడానికి కంకర అవసరం కావడంతో ముస్లిం సమాధులు పక్కనే ఉన్న తన కొండపోడు భూమిలోంచి ఉచితంగా తవ్వుకోమని దారా వెంకట రమణ అనుమతి ఇచ్చారు. ఐతే కంకర తవ్వకాలకు మైనింగ్ శాఖ అనుమతులు లేకపోవడంతో రాత్రి సమయంలో కొండపోడు అనుకొని ముస్లింల స్మశానాన్నే తవ్వేసారు. దీంతో ఈ వివాదం రచ్చకెక్కింది.




ఫలితంగా షేక్ సత్తార్, షాల్క్ సోబెన్, షేక్ అనీషా, షేక్ సయ్యద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఖననం చేసిన మృత కళేబరాలను తమకు అప్పగిస్తే మా మత సంప్రదాయం ప్రకారం తిరిగి సమాధి క్రియలు చేసుకుంటామని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు.

### ఇంటర్మీడియట్ పాఠ్యాంశాల వ్రాత పరీక్షలను

## ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలి

**సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్**



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మార్చి 1వ తేదీ నుండి నుండి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పాఠ్యాంశాల వ్రాత పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పాఠ్యాంశ పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించి కమిటీ సభ్యులకు దిశా నిర్దేశం చేశారు. మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు జిల్లాలో జరగనున్న పరీక్షలు శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పరీక్ష కేంద్రాల్లో విద్యుత్తు, మౌలిక సదుపాయాలు, ఫర్నిచర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రథమ ద్వితీయ పాఠ్యాంశ పరీక్షలకు సంబంధించి మొత్తం 27,313 మంది హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో మొదటి సంవత్సరపు విద్యార్థులు 13,431 మంది కాగా రెండవ సంవత్సరపు విద్యార్థులు 13,881 మంది ఉన్నారన్నారు. వీరి కొరకు జిల్లా వ్యాప్తంగా 40 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వీరు ప్రశాంత వాతావరణంలో వ్రాత పరీక్షలు రాసేందుకు లైటింగ్, వేసవి దృష్ట్యా తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఎటువంటి పేపర్ లీకేజీలు, మాల్ ప్రాక్టీస్ జరుగకుండా గట్టి నిఘా చర్యలు చేపట్టాలన్నారు. ఆర్టీసీ వారు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు పరీక్ష కేంద్రాల రూట్లలలో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని, ట్రాన్స్కో వారు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలన్నారు. పోలీస్ అధికారులు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ మిషన్లు మూసి వేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణను పోలీసు అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షించాలన్నారు. త్వరలో మూడు రకాల ప్రశ్నా పత్రాలు, కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ జిల్లా కేంద్రం అమలాపురం రానున్నాయని తదుపరి ఈ యొక్క మెటీరియల్ను పరీక్షా కేంద్రాల పరిధిలోని స్టాక్ పాయింట్లు అయిన పోలీస్ స్టేషనులకు బందోబస్తు నడుమ తరలించడం జరుగుతుందన్నారు. ఇంటర్ పబ్లిక్ పాఠ్యాంశ వ్రాత పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సమన్వయంతో ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ శాఖల అధికారులు బృంద స్ఫూర్తితో వ్యవహరించి, పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కోరారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి వి.సోమశేఖరరావు మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ విద్య, పాఠశాల విద్య, పోస్టల్, పోలీస్, ప్రజా రవాణా, వైద్యారోగ్యం విద్యుత్, శాఖల అధికారులు సమన్వయంతో థియరీ పరీక్షలు ఉదయం 9. గం. నుంచి మధ్యాహ్నం 12 గం. వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, కస్టోడియన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ప్రశ్న పత్రాలను స్టోరేజ్ పాయింట్ల నుంచి పరీక్షా కేంద్రాలకు తరలింపు మొదలు ప్రతి దశలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బందోబస్తు ఏర్పాటు, భద్రతా చర్యలు, సీసీ కెమెరాల నిఘా విషయంలో పోలీసు శాఖతో సమన్వయం అవసరమన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపాలని సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రాథమిక చికిత్స కిట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల,డిఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర, డిపిఓ శాంత లక్ష్మి, పోస్టల్, ట్రాన్స్కో, పాఠశాల విద్యాశాఖ, పోలీస్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### నరసన్న గిరిప్రదక్షిణకు

## భక్తుల ఇక్కట్లు తొలగేనా?

**కోతులతో బిక్కు బిక్కుమంటున్న భక్తులు**

**8ఏళ్లు గడచిన అక్కరకు రాని డార్మెంటరీ**



**కోరుకొండ విశ్వంవాయిస్ న్యూస్:** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఖ్యాతిని మరింత వ్యాప్తి చేయడానికి, నరసన్న గిరి ప్రదక్షణతో భక్తుల్లో స్వామిపై మరింత భక్తిపార్వసాన్ని పెంచడానికి గత శాసనసభ్యులు పెందుర్తి,జక్కంపూడి సుమారు 27లక్షలు రూపాయల వ్యయంతో నిర్మించిన పనులు నిరుపయోగంగా ఉన్నాయని నరసన్న భక్తులు, గ్రామస్తులు వాపోతున్నారు. కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ నరసన్న గిరి ప్రదక్షణ, భక్తులలో స్వామిపై మరింత విశ్వాసాన్ని పెంచుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా సుమారు 27లక్షల రూపాయలు వ్యయంతో కొండ చుట్టూ ఫెన్సింగ్, భక్తులు నడిచి వెళ్లడానికి ఫుట్ పాత్ నిర్మించారు. అయితే కొండమీద కోతుల ప్రభావం ఎక్కువగా ఉండడంతో భక్తులు గిరి ప్రదక్షణ చేయడానికి, కొండ ఎక్కడానికి భయభ్రాంతుల చెందుతున్నారు. మహిళలు, వృద్ధులు నడిచి గిరిప్రదక్షిణ చేస్తుంటే కోతులు మీదకి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా కొండవెనుక వైపు సీసీ రోడ్డు మీద బహిర్భూమికి కూర్చోవడం, చెత్తాచెదారం ఎక్కువగా ఉండటంతో దుర్వాసన కొడుతూ భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గిరి ప్రదక్షిణ రోడ్డు శుభ్రంగా ఉండేటట్టు అక్కడ ప్రజలకు అవగాహన కల్పించాలంటున్నారు. రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా 27లక్షల రూపాయలు వెచ్చించి, చేయించిన పనులు నిరుపయోగంగా మారాయి. అదేవిధంగా మరో మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ సుధీర ప్రాంతాల నుంచి నరసన్న దర్శనార్థం విచ్చేసి భక్తుల సౌకర్యార్థం సుమారు 35లక్షల రూపాయలు నిర్మించిన డార్మెంటరీ కూడా 8 ఏళ్ల నుండి భక్తులకు అక్కరకు రాక నిరుపయోగంగా మారింది. ప్రస్తుత రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఈ సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమస్యను పరిష్కరించి నరసన్న భక్తుల ఆశీస్సులు పొందుతారో లేక "యధా రాజా తథా ప్రజా" అన్న చందనంగా నాలుగున్నర ఏళ్ళు కాలం వెళ్లబుచ్చుతారో వేచి చూద్దాం. అన్నవరం దేవస్థానం అధికారులు ఈ సమస్యలపై దృష్టి పెట్టి, భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఖఏది ఏమైనా సుమారు 62లక్షల రూపాయలు పైబడి చేయించిన పనులు నిరుపయోగంగా ఉన్నాయి. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, అన్నవరం దేవస్థానం అధికారులు సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని భక్తులు కోరుతున్నారు.

## వాహనదారులు భద్రతా నిబంధనలు పాటించాలి

**ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం**

**ప్రజల్లో అవగాహన కలిగించేందుకు రహదారి భద్రతపై ప్రచారం నిర్వహిస్తున్నాం**

**జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా కంబైన్డ్ వాహనాలతో ర్యాలీ**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వాహన ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని,భద్రతా మాసోత్సవాలు సందర్భంగా జిల్లాలో అన్ని వర్గాలను కలుపుతూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్. చిన్నరాముడు అన్నారు. గురువారం ఉదయం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందర్భంగా కార్లు, ఆటో లు,మోటార్ సైకిళ్ళతో కూడిన కంబైన్డ్ వాహనాలతో ర్యాలీని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, అడిషనల్ ఎస్పీ,ఏవి సుబ్బారావు,జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్నరాముడు మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించక పోవడం,ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు.ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రవాణాశాఖ గత నెల జనవరి నెల నుండి ఫిబ్రవరి 15 వరకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్సను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగ్గా పాటించాలన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎడిషనల్ ఎస్పీ ఏవి సుబ్బరాజు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వాహన ప్రయాణ సమయంలో చేసే చిన్న పొరపాటు వల్ల మీతోపాటు ఇతరులు కూడా ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ మాట్లాడుతూ వాహన ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమా లు రూపొంది స్తోందని అన్నా రు. ప్రజల్లో చైతన్యం రావాలనే అవగాహన ర్యాలీలు ఏర్పా టు చేసినట్లు, అందరినీ కలుపుకుని ముందుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. మితిమీరిన వేగం తో, వాహనాల్లో నిర్దేశించుకున్న సంఖ్య కంటే ఎక్కువ గా మితిమీరిన ప్రయాణికులతో ప్రయాణించడం చట్టరిత్యా నేరం అన్నారు. ఇటువంటి సందర్భాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం అన్నారు. ఇటువంటి సంఘటనలు జరిగితే ఎటువంటి నష్ట పరిహారం కూడా అందే అవకాశం లేదని, మనం ఇంటి వద్ద బయలుదేరే సమయంలో తిరిగి ఇంటికి క్షేమంగా చేరుకోవడానికి భద్రత నిబంధనలు ఖచ్చితం గా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఆఫ్ మోటార్ వెహికల్స్ సిహెచ్. సంపత్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర రావు, అసిస్టెంట్ మోటార్ వెహిక ల్ ఇన్స్పెక్టర్స్, జి రాధికా దేవి, పి. వి. వి. డి. సాయి కుమార్, రోడ్ సేఫ్టీ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ పి.మాధురి ,పెద్ద ఎత్తున ద్వి చక్ర వాహనదారులు,క్యాబ్,ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో

# దూసుకుపోతున్న మెట్ల



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రత్తిపాడు పరిశీలకులు మెట్ల రమణబాబు తనదైన శైలిలో ప్రచారంలో దూసుకో పోతున్నారు. రాజశేఖర్ ని గెలిపించాలని ఆయన ప్రతిరోజు సమావేశాలు నిర్వహించి గ్రాడ్యుట్స్ ఇంటింటికి వెల్లి కలుస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ గెలుపులో కూడా రమణబాబు అదే రీతిలో పనిచేశారు. అమలాపురం నియోజకవర్గం లో కూడా తన అనుయాయులు అప్రమత్తం చేసి రాజశేఖర్ గెలుపులో తన వంతు కృషి చేస్తున్నారు.




## నేషనల్ బాల్ బ్యాడ్మంటన్ రిఫరీగా వార వెంకటరావు ఎంపిక

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన రికార్డు అసిస్టెంట్ వార వెంకటరావును బాల్ బ్యాడ్మింటన్ ఆఫ్ ఇండియా వారు రిఫరీ బోర్డు మెంబర్‌గా ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టికెవి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. కర్ణాటకలో జరిగిన 70వ నేషనల్ సీనియర్ మెన్ & ఉమెన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఈయన నేషనల్ రిఫరీ గా వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా వారా వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాల్ బ్యాడ్మింటన్ పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని తన సొంత నిధులతో సమకూరుస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరావును కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కొప్పుల వెలమ చైర్మెన్ గణేష్‌కుమార్, పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట గ్రామంలో జరిగిన ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ మరియు నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ పి వి గణేష్ కుమార్,అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, మండల టిడిపి అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు, మండల జనసేన అధ్యక్షుడు కంఠంశెట్టి చంటి, మండల బీజేపీ అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు,మండల తెలుగు రైతు అధ్యక్షుడు చోడపనీడి భాస్కరరావు,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తదితరులు పాల్గొన్నారు.గ్రామంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి తెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగిందని తెలియజేశారు.



## మద్యం సేవించి వాహనాలను నడుపుతూ

# పట్టుబడ్డ పన్నెండు మంది

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో నిందితులకు రూ.1,32,000 జరిమానా



**కొత్తపేట, అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడ్డ పన్నెండు మందికి అమలాపురం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు రూ.11 వేలు చొప్పున రూ. 1,32,000 జరిమానా విధించింది.. ఈ మేరకు అల్లవరం ఎస్సై జి.హరీష కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అల్లవరం మండల పరిధిలో బ్రీత్ ఎనలైజర్ ద్వారా పలువురు వాహన చోదకులను పరీక్షలు చేసిన క్రమంలో 12 మంది మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు నిర్ధారణ కాగా వారిపై కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై విచారణ చేపట్టిన అమలాపురం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు 12 మందికి ఒక్కొక్కరికి రూ.11 వేలు చొప్పున మొత్తం రూ.1,32,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించినట్లు ఎస్సై హరీష్‌కుమార్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హరీష్‌కుమార్ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలకు కారకులుగా నిలిచి వారితోపాటు అమాయకులను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని, ఇటువంటి వారిని బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు ద్వారా గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై హరీష్ కుమార్ తెలిపారు.

# హైకోర్టు ఆదేశాలతో దివ్యాంగుల సర్వే

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్:** హైకోర్టు ఆదేశాల్లో భాగంగా జిల్లాలోని పలు గ్రామాల్లో దివ్యాంగులు, చిన్నారుల సర్వే నిర్వహించారు. ఆలమూరులో జరిగిన సర్వేలో ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి నాగేశ్వరరావు నాయక్ ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ మండల ప్రత్యేకాధికారి న్యాయవాది కె.ధనరాజు నేతృత్వ ంలో కోర్టు, వైద్య ఆరోగ్య, ఆశ, పంచాయతీరాజ్ సిబ్బంది ఆలమూరులో సర్వే జరిపారు. ఒకటి నుంచి 19 ఏళ్లలోపు ఉన్న దివ్యాంగులు, అప్పుడే పుట్టిన చిన్నారులు, ఆరునెలలోపు ఉన్న వారి వివరాలను సేకరించారు. ఆలమూరు కోర్టు పరిధిలోని ఆలమూరు, మండపేట రూరల్, మండపేట టౌన్, కపిలేశ్వరపురం మండలాలలో సర్వే జరుగుతున్నదని ఆయన చెప్పారు.



## ప్రత్యేక ఆరోగ్య అవసరాలు ఉన్న పిల్లలకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు

### జిల్లా వైద్య శాఖాధికారి డా.యం.దుర్గారావు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక ప్రాంతీయ ఆసుపత్రి నందు ఉన్న జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రంలో ప్రత్యేక ఆరోగ్య అవసరాలు ఉన్న పిల్లలను గ్రామాల నుండి చికిత్స కొరకు కేంద్రానికి తరలించుటకు అద్దెకు తీసుకున్న వాహనాన్ని జిల్లా వైద్య శాఖాధికారి డా.యం దుర్గారావు ప్రారంభించగా, అదనపు డి.యం.హెచ్ ఓ, సిహెచ్ వి భారత లక్ష్మి ఆర్.బి. యస్.కే ప్రోగ్రాము ఆఫీసర్ డా.జాన్లేవి, యూ.పి. హెచ్.సి.సిబ్బందిపాల్గన్నారు, జిల్లా వైద్యారోగ్య అధికారి డాక్టర్ దుర్గారావు దొర మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామా లలో జరుగు చున్న యన్.సి.డి. సి.డి సర్వేలో గుర్తించిన చిన్నారు లను స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న జిల్లా సత్వర వైద్య సేవలు కేంద్రానికి తరలించి ప్రత్యేక సేవలు అందిం చాలనే ప్రధాన ఉద్దేశంతో వాహనాన్ని అందుబాటులో కేవలం జరి గిందన్నారు. కావున సిబ్బంది అందరు గ్రామాలలో ప్రజానీకానికి ఈ యొక్క విషయాన్ని తెలియజేసి తెలియచేసి వైద్య సేవల అవసరమైన వారు ఈ యొక్క తరలింపు సేవలను సద్వినియోగం చేసుకునేందుకు అవగాహన పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వైద్యులు సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మండపేట రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన

# జిల్లా ఎస్పీ బి.కృష్ణరావు



**కొత్తపేట, మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట జిల్లా ఎస్పీ బి.కృష్ణరావు మండపేట రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం పెండింగ్ కేసులపై ఆరా తీశారు. రూరల్ పరిధిలోని ఉన్న స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు ఇచ్చారు. పోలీస్‌స్టేషన్ ఆశ్రయించి వచ్చిన కంప్లైంట్ వ్యక్తులతో మర్యాదపూర్వకంగా ఉండాలని,శాంతి భద్రతలు పరిరక్షణ లక్ష్యంగా పనిచేస్తే అది మన వృత్తికి గౌరవాన్ని పెంచుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అక్రమ మార్కద్రవ్యాలు వంటి గంజాయి, మద్యంపై ఈగల్ స్క్వాడ్ పని చేస్తుందన్నారు. గత కొంతకాలంగా గంజాయి రవాణా తగ్గిందన్నారు.స్టేషన్ పరిధిలో సిసి కెమెరాల పటిష్టంగా ఉండే విధంగా భద్రపరు చుకోవాలని స్టాప్‌కి సూచనలు ఇచ్చారు, ప్రస్తు తం అన్ని సిసి కెమెరాల పనితీరుపై అడిగి తెలుసుకున్నారు సీసీ కెమెరాలు నేరస్తులను గుర్తించటానికి ఎంతో ముఖ్యమని నిర్లక్ష్యంగా ఉండకూడదు అని వివరించారు.పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అదుపు చేసేందుకు అధికారులతో మాట్లాడి ట్రాఫిక్ ఎక్కువున్న ప్రాంతాల్లో సిగ్నల్స్ ఏర్పాటు చేసే విధంగా అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్పి బి.రఘువీర్, రూరల్ సీఐ పీతల దొర రాజు, నియోజకవర్గ ముగ్గురు సర్కిల్ ఎస్సైలు, రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో రాజకీయం



**రాజమహేంద్రవరం సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** ఉభయగోదావరిజిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేసిన నామినేషన్ల ప్రక్రియలో భారీ రాజకీయం జరిగిందని మాజీ ఎంపీ జీవీ హర్షకుమార్ ఆరోపించారు. రాజమహేంద్రవరం రాజీవ్‌గాంధీ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నామినేషన్ల స్క్రూట్నీ పద్ధతిలో తొలుత పీడీఎఫ్ అభ్యర్థి వీరరాఘవరావు డిస్ క్వాలిఫై అయ్యారని ప్రకటించారని, చివరిలో క్వాలిఫై అయినట్లు లిస్ట్ లో ప్రకటించారని తెలిపారు. పీడీఎఫ్ అభ్యర్థి ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారని తాను కూడా స్వాగతించానని, డిస్ క్వాలిఫై చేసి మళ్లీ క్వాలిఫై చేయడాన్ని బట్టి కుమ్మక్కైనట్లుగా అర్థమవుతోందన్నారు. ఇదంతా పోటీలో ఉన్న తన కుమారుడు జీవీ సుందర్‌కి, వీరరాఘవరావుకు మధ్య ఓట్లు చీల్చడం కోసమే చేశారని ఆరోపించారు.

## కన్నబాబు నియామకం పట్ల

# వెంకన్న బాబు హర్షం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ఉత్తరాంధ్ర వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్‌గా మాజీ మంత్రి కురసాల కన్నబాబు నియామకం పట్ల మండపేట నియోజకవర్గం వైసీపీ నాయకులు యర మాటి వెంకన్నబాబు తమ హర్షాన్ని వ్యక్తం చేశారు. కార్యశీలి క్రియాశీలి అత్యంత ప్రతిభావంతుడైన కన్నబాబు వైసీపీలో ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ గా మూడు జిల్లాలకు ఉన్నతమైన పదవి లభించడం పట్ల కార్యకర్తలు ఎంతో ఆనంద పడుతున్నారన్నారు. ఉత్తరాంధ్రలో పార్టీని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పటిష్టం చేయగల సత్తా ఉన్న కన్నబాబు నియామకాన్ని పార్టీ శ్రేణులు అందరూ అభినందిస్తున్నట్లు వివరించారు. ప్రజా పాత్రికేయుడిగా కన్నబాబు ఉత్తరాంధ్రలో విశేషమైన సేవలు అందించారన్నారు ఆ అనుభవాలు పురస్కరించుకుని ఉత్తరాంధ్ర లో పార్టీ తిరిగి యధా స్థానానికి వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టు నుండి మంత్రి పదవి చేపట్టిన ఘనత కన్నబాబుకి దక్కిందన్నారు. 16 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ నాయకుడిగా మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు వైయస్.జగన్మోహన్ రెడ్డికి అత్యంత నమ్మకస్తుల్లో ఒకరైన కన్నబాబు మీద ఉంచిన గురుతర బాధ్యతను సాధిస్తారని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్ర పార్టీ అధ్యక్షులు కురసాల కన్నబాబుకి వెంకన్నబాబు తమ హర్షం తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- స్వచ్ఛ మండపేటగా రూపుదిద్దుదాం
- కమిషనర్ రంగారావు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పరిసరాల శుభ్రతను ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని మండపేటను స్వచ్ఛ మండపేటగా తీర్చిదిద్దాలని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు గురువారం పలు వార్డుల్లో పర్యటించారు. శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా మెయిన్ రోడ్డు సత్యశ్రీ రోడ్డులో పర్యటించారు.కమీషనర్ మాట్లాడుతూ పట్టణ పరిధిలో దుకాణాలు వ్యాపార సముదాయాల వద్ద చెత్త చెదరాలను పారవేయకుండా పరిశుభ్రతను పాటించాలని కోరారు . తద్వారా షాప్ వద్ద పరిశుభ్రతగా ఉండడమే కాకుండా స్వచ్ఛ మండపేటగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు.

## అమలాపురం పరిసర ప్రాంతాల్లో

# మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటుపై చర్చ



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం సర్ సి.వి.రామన్ స్కూల్ నందు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవణం వేణుగోపాల్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. లయన్ జంపన సుమన్ వర్మ ఆధ్వర్యంలో అమలాపురం పరిసర ప్రాంతాల్లో మానవత స్వచ్ఛంద సేవ సంస్థ ఏర్పాటు చేయుటకు ఆ సంస్థ రాష్ట్ర ఆత్మీయ సహకార కమిటీ చైర్మన్ ఎస్ జానకిరామరాజు, ఉండ్రాజవరం చైర్మన్ టీవీ కృష్ణారావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో వారి ఇరువురు మాట్లాడుతూ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ 2004లో నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థ ద్వారా పర్యావరణం పరిరక్షణ, అంబులెన్సు, విద్యార్థులకు ఆర్థిక సహాయం, నైతిక విలువల బోధన, వాటర్ ట్యాంకర్లు, శాంతి రథాలు, ఫ్రీజర్లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ సేవా సంస్థని అమలాపురం ప్రాంతాల్లో కూడా విస్తరించాలని ఉద్దేశంతో ఇక్కడికి రావడం జరిగిందని ఈ సేవా సంస్థలో సభ్యుడుగా కావడానికి సంవత్సరానికి కేవలం 600 రూపాయలు చెల్లించి సభ్యుడుగా జాయిన్ అయ్యి మానవతా స్వచ్ఛంద సేవా ద్వారా పైన తెలిపిన కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకువెళ్లే విధంగా ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ పూర్వపు మల్టిపుల్ చైర్ పర్సన్ లయన్ అనిల్ కుమార్ జైన్, లయన్ సుధా గణపతి, లయన్ చిక్కాల సతీష్, లయన్ నడిం పల్లి వెంకట రామరాజు, లయన్ పెనుమాల చిట్టిబాబు, లయన్ బూరగాయల శివరామకృష్ణ, లయన్ యెర్రమెల్లి విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలు పరిరక్షణే లక్ష్యం

### జిల్లా ఎస్పీ కృష్ణారావు



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణ కోసం పని చేస్తున్నామని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ కృష్ణారావు తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.కృష్ణరావు గురువారం మండపేట రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, లా అండ్ ఆర్డర్లపై ఆరా తీశారు. రూరల్ పరిధిలోని రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి, అక్రమ మద్యంపై ఈగల్ స్క్వాడ్ పని చేస్తుందన్నారు. గతంతో పోలిస్తే గంజాయి రవాణా తగ్గిందన్నారు. నేరస్తులను పట్టుకోవడంలో సిసి కెమెరాల పాత్ర ఎంతో ఉందని, ప్రస్తుతం అన్ని సిసి కెమెరాల పని చేస్తున్నాయని అన్నారు. పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అదుపుచేసేందుకు అధికారులతో మాట్లాడి ప్రధాన కోడళ్ళలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసే దిశగా అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డిఎస్పి బి రఘువీర్, రూరల్ సీఐ పీతల దొర రాజు,రూరల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## 14.525 టన్నుల ఎరువుల అమ్మకాల నిలిపివేత

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎరువుల, విత్తనాల దుకాణంలో ఉండాల్సిన నిల్వలకన్న అధిక మొత్తంలో ఉన్న 14.525 టన్నుల ఎరువుల అమ్మకాలను తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకూ తాత్కాలికంగా నిలిపివేయాలని దుకాణం యజమానిని మండల వ్యవసాయశాఖ అధికారి పడాల గాంధీ ఆదేశించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని ఆర్టీసీ కాంప్లెక్స్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఎదురుగా శ్రీ భక్తాంజనేయ ఫెర్టిలైజర్స్ దుకాణంలో గురువారం ఆకస్మిక తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏఈఓ మౌళి ప్రసాద్, గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రభాస్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్‌ను గెలిపిస్తాం

### - దళిత నాయకుడు కప్పల రాజు

**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** టిడిపి నాయకులు కూటమి పార్టీల ఉమ్మడి అభ్యర్థి అయిన పేరా బత్తుల రాజ శేఖరం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే వ్యక్తి అని ఈనెల 27న జరగబోయే ఉభయగోదావరి జిల్లాల పట్టాబద్రుల ఎన్నికలలో బ్యాలెట్ పేపర్లో మొదటి ప్రాధాన్యత ఓటు 1 నెంబర్ వ్రాసి ఓటు వేయాలని కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎస్. అచ్యుతాపురంలో 47వ వార్డులోఅందుబాటులో ఉన్నపట్టభద్రుల ఇంటింటికి వెళ్లి రాజశేఖర్‌కి ఓటు వేసి గెలిపించాలని కాకినాడ సిటీ సహాయ కార్యదర్శి అయినా జనసేన నాయకులు కప్పల రాజు ఓటర్లను కోరారు. టిడిపి నాయకులు బుస్కల్ నిహేమియా, కృష్ణ, ఫ్లెమింగ్, బి సతీష్, విద్యాసాగర్, సువర్ణ రాజు,తదితరులు పాల్గొన్నారు.







## గంజాయి ముఠాను పట్టుకున్న సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెద్దిరాజు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ జి. బిందు మాధవ్, ఆదేశాల మేరకు మరియు కాకినాడ సబ్ డివిజన్ సహాయ పోలీస్ సూపరింటెండెంట్ పాటిల్ దేవరాజ్ మనీష్, ఐపీఎస్ పర్యవేక్షణలో, సర్పవరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. పెద్ది రాజు ఆధ్వర్యంలో, గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు నిర్వహించిన ఆపరేషన్‌లో ముగ్గురిని పట్టుకున్నారు. సర్పవరం పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ పి. శ్రీనివాస్ కుమార్, రమణయ్యపేట పరిసరాల్లోని డంపింగ్ యార్డ్ వద్ద గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో నిందితులు 6 కిలోలు 200 గ్రాముల గంజాయిని అక్రమంగా స్వాధీనం చేసుకుని, విక్రయించేందుకు, రవాణా చేసేందుకు ప్రణాళిక రచించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ సంఘటన 13-02-2025 తేదీ ఉదయం 8:00 గంటలకు, కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామానికి సమీపంలోని డ్రైనేజ్ కాలువ బండ వద్ద చోటుచేసుకుంది. కేసు అదే రోజు ఉదయం 11:30 గంటలకు నమోదు చేయబడింది. నిందితులు ఎ-1 వలస గిరిధర్, ఎ-2 మీశాల వివేక్ మరియు ఒక (చట్ట ప్రకారం పేరు వెల్లడించబడదు) కలిసి కాకినాడ ప్రాంతానికి చెందిన వారు. దర్యాప్తులో వీరు గంజాయి, మద్యం, సిగరెట్లు వంటి మత్తుపదార్థాలకు బానిసలుగా మారినట్లు నిర్ధారించబడింది. వీరు ప్రస్తుతం ఏదైనా ఉద్యోగం లేదా జీవనోపాధిలో లేరు. ధారకొండ, అల్లూరి సీతారామ రాజు జిల్లా నుండి గంజాయిని తెచ్చుకుని, కాకినాడలో అధిక ధరకు విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించారు. అయితే, గంజాయి తరలిస్తున్న క్రమంలో పట్టుబడ్డారు.

**నిందితుల వివరాలు:**


ఎ-1: వలస గిరిధర్, తండ్రి పేరు: అప్పారావు, వయస్సు: 24 సంవత్సరాలు, కులం: కాపు, చిరునామా: డోర్ నెం: 10-656, సాయిబాబా దేవాలయం సమీపం, దండుపుంత, ఎపిఐఐసి కాలనీ, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం.

ఎ-2: మీశాల వివేక్, తండ్రి పేరు: నాగబాబు, వయస్సు: 19 సంవత్సరాలు, కులం: పద్మశాలి

**చిరునామా:** డోర్ నెం: 9-263, ఇందిరా గాంధీ విగ్రహం సమీపం, 3వ ఎపిఎస్పీ బెటాలియన్ ఎదురుగా, రమణయ్యపేట, కాకినాడ రూరల్ మండలం.

**సిసిఎల్:** (చట్ట నిబంధనల ప్రకారం పేరు వెల్లడించబడదు) దర్యాప్తు కొనసాగుతోంది. ఎం డి పి ఎస్ చట్టం ప్రకారం నిందితులపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు పంపడం జరిగింది.

## ఘనంగా పునఃప్రతిష్టతమైన కోదండరాముని విగ్రహాలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా శంఖవరం మండలం శంఖవరం పదాల వారి వీధిలోని శ్రీ మహాగణపతి, శ్రీ రాధాకృష్ణ సహిత శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ఈ దివ్య మూర్తుల పునఃప్రతిష్టా మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధినామ సంవత్సర మాఘ బహుళ పాద్యమి గురువారం ఈ పునః ప్రతిష్టా కార్యక్రమాన్ని చేపట్టారు. కాజులూరు మండలం దుగ్గుదుర్రు వాస్తవ్యులు బ్రహ్మశ్రీ పూజ్యం నాగేశ్వరరావుశర్మ, ఈశాన శివాచార్య, శైవాగమ విద్వాన్, దైవజ్ఞరత్న, బ్రహ్మశ్రీ కాళ్ళకూరి శ్రీసాయి సూర్య సుబ్రహ్మణ్యశర్మ ఆచార్యులుగా త్రయాహ్నిక దీక్షతో లోక కళ్యాణార్థం, సర్వ వాంఛలు తీర్చుటకు వ్యవసాయ, వ్యాపార ఉద్యోగ, రాజకీయాది రంగాల్లో రాణించడానికి, నవగ్రహ నక్షత్ర దోష నివృత్తికి, అనేక శుభకార్యాలు నెరవేర్చడానికి మహామహిన్వితమూర్తి శ్రీ స్వామి వార్ల పునఃప్రతిష్టను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం గవ్యాంత అర్చనలు, యంత్రరాజార్ధనములు, మార్జనలు, రత్నన్యాసం, గరన్యాసము, యంత్రస్థాపనము, (సుముహూర్తం) బింబ స్థాపనము, న్యాసములు, దృష్టికుంభం, దృష్టిగోవు, పూర్ణాహుతి, కుంభాబిషేకము, అగ్ని ఉద్వాసనము, దీక్షావిమోచనము, అవబృందము, శాంతి కళ్యాణము, శేషవస్త్రసమర్పణము. ఆశీర్వచనము, పండిత సత్కారములు, ఆచార్య పూజ, శాంతి మంత్ర పఠనము, కోదండరాముని విగ్రహ పునఃప్రతిష్టా మహోత్సవం నిర్వహించారు. శాంతి సమారాధన, భారీ అన్న సమారాధనను విశేషంగా నిర్వహించారు. ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్, ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో దైవ దర్శనం చేసుకున్నారు.

## వాడపల్లి ఒకరోజు ఆదాయం రూ.3.30 లక్షలు

**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. నోము ఆచరించిన భక్తులు అష్టోత్తర పూజలు, నిత్య కళ్యాణాలు చేశారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు అన్నప్రసాదంలో పాల్గొన్నారు. వివిధ సేవల ద్వారా ఒకరోజు ఆదాయం రూ.3,30,512 వచ్చినట్టు ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలి పారు. వకుళమాత అన్నదాన భవన నిర్మాణానికి గన్నవరం మండలం వీరపనేని గూడెంనకు చెందిన బి.నాగశివ లిఖిత కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళం ఇచ్చారు. దాతలకు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని క్యూలైన్ల విస్తరణ పనులు చేపట్టారు. వేదాశీర్వచనం, శీఘ్రదర్శనం, వీఐపీ దర్శనం క్యూ లైన్లను స్టీల్ రైలింగ్‌తో విస్తరించారు. వీటి పనులను ఉప కమిషనరు, ఈవో నల్లం సూర్యచక్రధరరావు పరిశీలించి పలు సూచనలు చేశారు. రానున్న వేసవి దృష్టిలో పెట్టుకుని టెంట్లు వేసి ఎండవేడి నుంచి ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టారు. ఆలయంలో చేపడుతున్న పనులను ఆయన పరిశీలించారు.

## 'వ్యవస్థలతో కుటిల రాజకీయాలు'

**తుని రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని కూటమి ప్రభుత్వం కుటిల రాజకీయాలు చేస్తోందని మాజీ ఎంపీ హర్షకుమార్ ఆరోపించారు. తునిపట్టణంతో పాటు గ్రామీణప్రాంతాల్లోని పలు పా ఠశాలల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అ భ్యర్థి జీవీ సుందర్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను, పట్టభద్రులను కలిసి మేనిఫెస్టో వివరించారు. అనంతరం తునిలో మీడియాతో మాట్లాడుతూ నామినేషన్ల సందర్భంగా జరిగిన విషయాన్ని వివరించారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సుందర్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. దారా సురేష్, తంతటి కిరణ్‌కుమార్, దళిత నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాతకు సాగునీటి కష్టాలు



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్:** దాళ్వా పంటకు పుష్కలంగా సాగునీరు అందిస్తామని ఇరిగేషన్ శాఖ అధికారులు సాగునీటి పంపిణీలో వంతులవారీ విధానాన్ని తీసుకు వచ్చారు. దీని ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో పంటలకు సాగునీరు అందే పరిస్థితి కానరావడం లేదు. పంట కాలువలు మూసుకుపోవడంతో రైతులకు సాగునీరు వెళ్లే పరిస్థితిపై వారిలో ఆందోళన నెలకొంది. పేరవరం ఎత్తిపోతల పథకం పరిధిలోని రాజవరం, వెలిచేరు, కట్టుంగ, పులిదిండి, వసంతవాడ గ్రామాల మీదుగా వెళ్లే పంట కాలువలు గుర్రపుడెక్క, తూడుతో మూసుకుపోయి సాగునీటి ప్రవాహానికి అడ్డుకట్ట పడుతోంది. ఉచ్చిలి పంపింగ్ స్కీమ్ ద్వారా ఆత్రేయపురం, వాడపల్లి, మెర్లపాలెం వెళ్లే పిల్లకాలువలు, గుర్రపుడెక్క, తూడు తోమూసుకుపోయాయి. సాగునీరు ముందుకు వెళ్లక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో కాలువలను పట్టించుకోకపోవడంతో ఈ దుస్థితి నెలకొంది. రైతు సంక్షేమానికి గత ప్రభు త్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడంతో రైతులు అష్టకష్టాలు ఎదుర్కొన్నారు. వర్షాకాలంలో అయితే పంట పొలాల్లోని ముంపునీరు ముందుకు కదలక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకుని గుర్రపుడెక్క, తూడును తొలగించాలని రైతులు కోరుతున్నారు.

## సత్యదేవుని సన్నిధిలో వాట్సాప్ సేవలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరంలోని రత్నగిరి దాసుడైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం భక్తుల సౌకర్యార్థం వాట్సాప్ ఆధారిత సేవల సౌకర్యంను అందుబాటులోకి తెచ్చింది. దేవస్థానంలో భక్తులకు అవసరమైన వివిధ సేవల టికెట్లు విక్రయాలు, విరాళాలు స్వీకరణకు వాట్సాప్ నెంబర్ 9552300009 ను దేవస్థానం విని తెచ్చింది. ఈ వాట్సాప్ నెంబరుకు ఎవరైనా హాయ్ అని ఇంగ్లీషులో మెసేజ్ పెడితే వివిధ సేవలు ఓపెన్ అవుతాయి. వాటిలో టెంపుల్ బుకింగ్ సర్వీసును ఎంచుకోవాలి. అందులో వివిధ దేవస్థానాలు ఓపెన్ అవుతాయి. వాటిలో అన్నవరం దేవస్థానం ఎంచుకోవాలి. అందులో టెంపుల్ దర్శనం, టెంపుల్ సేవలు, డొనేషన్లు ఆప్షన్లు వస్తాయి. వాటిలో అవసరమైనవి ఎంపిక చేసుకోవాలి. టెంపుల్ సేవలో వ్రతం ఎంచుకొని నిర్దేశ మొత్తాన్ని డిజిటల్ పద్ధతిలో చెల్లించి రశీదు పొందాలి. దానిని ప్రింట్ తీసుకుని దేవస్థానం వ్రతాల విభాగంలో చూపిస్తే వెంటనే వ్రతానికి అనుమతిస్తారు. దర్శనం, ప్రసాదం, ఇతర సేవలకు కూడా ఇదే వర్తిస్తుందని ఈఓ తెలిపారు. ఎన్.డి.ఏ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సేవలను ఆరంభించింది. 9552300009 నెంబరుతో వివిధ సేవలు అందుబాటులో ఉన్నాయని రత్నగిరి దేవస్థానం అధికారులు ప్రకటించారు.

## రాజశేఖర్ గెలుపే లక్ష్యం

### - పిల్లి దంపతులు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ నియోజకవర్గం కాకినాడ రూరల్ లో పిల్లి సత్తిబాబు అనంతలక్ష్మి నివాసం వద్ద ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రాజశేఖర్ గెలుపు లక్ష్యంగా పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు గారు ఏర్పాటుచేసిన మీటింగ్ కి అధిక సంఖ్యలో మహిళలు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పంతం నానాజీ గారు పాల్గొన్నారు. పెరబత్తుల రాజశేఖర్ గారికి గ్రాడ్యుయేట్ ఓటర్లు అందరూ ఓట్లు వేయాలని, అత్యధిక మెజార్టీ కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి రావాలని, స్టేజి మీద మీద మాట్లాడిన ప్రతి నాయకులుఓటర్లనుకోరారు. ఇదిమంచిప్రభుత్వని వివరించారు. రాజశేఖర్కు అండదండగా మేము అందరం ఉన్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులు ఉన్నాయని, ప్రజల దీవెనలు, దేవుని ఆశీస్సులతో ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు మహిళలు, పట్టపద్రులు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పిల్లి సత్తిబాబు అనంతలక్ష్మి ధన్యవాదములు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో మొత్తం 43 మంది

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకినాడ జిల్లాలో 70,343 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా, 98 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీనికోసం ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో రెండు బ్యాలెట్ పెట్టెలు కేటాయిస్తున్నారు. ఈనెల 14వ తేదీన కాకినాడ కలెక్టరేట్‌లో ఎన్నికల సిబ్బందికి పోలింగ్‌పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వ హిస్తున్నారు. డీఆర్వో వెంకట్రావు పర్యవేక్షణలో శిక్షణా కార్యక్రమం జరగనుంది. పోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ కేంద్రం సమర్థంగా నిర్వహించే విధానాలను వివరిస్తారు. ఓటు ఎలా వేస్తే చెల్లుబాటు అవుతుందో తెలియజేస్తారు. గతంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో అనుసరించిన విధానాలపై చర్చిస్తారు. ఈ పర్యాయం ఉపాధ్యాయుల పోలిం గ్ విధులకు దూరంగా ఉంటున్నారు. ఇంట ర్మీడియట్, 10వ తరగతి పరీక్షలు జరుగు తున్న నేపథ్యంలో ఎన్నికల విధుల నుంచి వార్ని దూరంగా పెట్టారు.

### నిబంధనలు ఉల్లంఘించిన వైన్ షాపులపై

## పోలీసుల మెరుపు దాడులు

### కేసులు నమోదు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ నగరంలో నిబంధనలు ఉల్లంఘించిన వైన్ షాపులపై పోలీసులు మెరుపు దాడులు చేసి కేసులు నమోదు చేశారు. కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలతో ఏ ఎస్ పి మనీష్ దేవరాజ్ ఆధ్వర్యంలో రాత్రి 10 గంటలు దాటిన తరువాత తెరిచి ఉన్న వైన్ షాపులపై ప్రత్యేక బృందాలతో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కాకినాడ సిటీలోని 1వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 షాపులు, 3వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 2 షాప్‌లు సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో 2 షాపులు మొత్తం 8 బ్రాందీ షాపులపై దాడి చేసి కేసులు నమోదు నమోదు చేసినట్లు ఎస్పీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.

## పీడీఎఫ్, యూటీఎఫ్‌లపై హర్షకుమార్ వ్యాఖ్యలు సరికాదు

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పీడీఎఫ్, యుటీఎఫ్‌లను విమర్శిస్తూ మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యలు చేయడం సరికా దని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవీ) ఖండించారు. కాకినాడలోని యుటీఎఫ్ హెూంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఐవీ మాట్లాడుతూ పీడీఎఫ్ ఎల్లప్పుడూ ప్రజాపక్షమేనన్నారు. పీడీఎఫ్, యూటీఎఫ్ అధికార కూటమికి అమ్ముడుపోయాయని ఆధారాలు లేని ఆరోపణలు చేయడం ఆయన స్థాయికి తగదన్నారు. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నిబంధనల ప్రకారమే జరిగిందని, ఇతర అభ్యర్థుల సమక్షంలోనే డీవీ రాఘవులు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి ఆమోదిం చారని తెలిపారు. పీడీఎఫ్ కులపరమైన అభ్యర్థుల ఎంపిక గానీ, కులపరంగా ఓట్లు అభ్యర్థించడంగానీ చేయదన్నారు. ప్రజాస్వా మ్యబద్ధంగా నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల్లో పీడీఎఫ్ ప్రచారం చేస్తోందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపక, కార్మిక, పెన్షనర్ల, ప్రజా సంఘాల ఉద్యమాల్లో రాఘవులు భాగస్వాములు అయ్యారన్నారు. హర్షకుమార్ తన అభ్యర్థి గుణగణాలు, అర్హతలు ప్రజలకు చెప్పి ఓట్లు అడిగితే బాగుంటుందన్నారు. పీడీఎఫ్ అభ్యర్థిపై హర్షకుమార్ చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఐవీ హితవు పలికారు.

## జీకే ఎడ్యుకేషనల్ అకాడమీకి ఏయూ విశాఖపట్నం ఆన్లైన్ గుర్తింపు...



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం ఉదయం కొవ్వూరు పట్నం సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఆంధ్ర విశ్వవిద్యాలయం మేనేజర్ రహంతుల్ల విచ్చేశారు.దూర విద్యా విధానంలో ఆన్లైన్ ద్వారా యూజీ, పీజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని అలాగే ఆర్థికంగా వెనకబడి 23 సంవత్సరాల వయసు గల విద్యార్థుల కోసం అప్రెంటిషిప్ ఇంటెన్షిప్ ద్వారా ఉపాధి మరియు సర్టిఫికెట్ పొందే అవకాశం అందిస్తుందని, ఈ అవకాశం కొవ్వూరు పట్టణంలో జీ.కే అకాడమీకి గుర్తింపు ఉందని రహంతుల తెలిపారు.అకాడమీ డైరెక్టర్ గెల్లా కేశవ మాట్లాడుతూ చదువుకోడానికి దురవిద్యలో ఆన్లైన్లో చక్కని మార్గమని ప్లేస్మెంట్ తో కూడిన ఈ అవకాశాన్ని విద్యార్థులు, గృహిణిలు, ప్రైవేటు, గవర్నమెంట్ ఉద్యోగులు,ఈ సదవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని అడ్మిషన్లు జరుగుచున్నవని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సిహెచ్ శ్యామల రావు, పాఠశాల, జికె స్టడీ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామి గుడి పునఃనిర్మాణానికి విచ్చేసిన పలివెలకు, కంబాలకు ఘన సన్మానం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం మార్కెట్ సెంటర్లో సీతారామాంజనేయ స్వామి గుడి పునఃనిర్మాణానికి విచ్చేసిన సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబును మరియు విశ్వ హిందు పరిక్ష అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు,సి ఎమ్ డి గ్రూప్స్ అధినేత కంబాల శ్రీనివాసరావునుమార్కెట్ ఆలయ కమిటీ సభ్యులు సాలువాతో, బొకే లతో,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మార్కెట్ ఆలయ కమిటీ సభ్యులు తెలియజేస్తూ సీతా రామాంజనేయ స్వామి గుడికి పలివెల వీరబాబు మరియు కంబాల శ్రీనివాస్ ఆర్థిక సహాయాన్ని అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో దొర,మద్దాల కొండలరావు, సాంబేలపు బాలయోగి,దాసరి సుబ్బారావు,సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి జవహర్ ను కలిసిన కూటమి మాదిగ ప్రతినిధులు



కొవ్వూరు, విశ్వంవాయిస్ న్యూస్: కొవ్వూరులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ స్వగృహం లో జిల్లా ఎన్డిఎ కూటమి మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సంధర్భంగా జవహర్ మాట్లాడుతూ రాజమండ్రి పార్లమెంట్ సంబంధించిన మాదిగలు ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖరం ని మొదటి ఓటు వేసి ఆయనను అత్యధిక మెజారిటీతో గెలుపు కొరకు పార్టీ ఉండబడే కూటమి మాదిగలందరూ కష్టపడి పనిచేయాలని అయన పిలుపు ఇచ్చారు.ఆయనను కలిసిన వా కూటమి నాయకులు మద్దాల యేసుపాదం,కొత్తపల్లి రఘు, యార్లగడ్డ శేఖర్,చాపల చినరాజు, చిడిపి స్టాలిన్, తూత్తరమూడి రమణ, బోయినపల్లి కరుణాకర్, కోరుమిల్లి విజయశేఖర్,బోయినపల్లి సుందరం, కొమ్ము సత్తిబాబు, నేకూరి రవికుమార్ ,పసలపూడి బోసు తదితరులు పాల్గొన్నారు.

## 1/70 చట్టాన్ని కొనసాగిస్తామని సీఎం ప్రకటనపై హర్షం

- దారా యేసురత్నం



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** 1/70 చట్టాన్ని కొనసాగిస్తా మని, గిరిజనులు ఎలాంటి ఆందోళన చెందొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం హర్షణీయమని జగ్గంపేట నియోజకవర్గం సమన్వయ కమిటీ సభ్యులు ,కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, రత్నం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దారా యేసురత్నం అన్నారు.గురువారం రాజమహేంద్రవరం దేవిచౌక్ లోని తన కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూదళిత గిరిజన చట్టాలను ప్రతిష్ట చేస్తామని మాట ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దళిత గిరిజనుల తరపున ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రంలో దళిత గిరిజనుల పట్ల గత వైసిపి ప్రభుత్వం ఎంతో దుర్మార్గంగా ఆలోచించి వారిని అణచివేసి పూర్తిగా ఆ చట్టాలను నిర్వీర్యం చేశారని అన్నారు. అందుకే వైసిపికి దళిత గిరిజనులు సరైన సమయంలో ఓటు ద్వారా బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర పురోగతి అభివృద్ధి చెందుతూ ముందుకెళ్తున్న తరుణంలో వైసిపి ప్రభుత్వం లేని పోనీ అబండాలేసి ప్రభుత్వం పై బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని సూచించారు. లేనిపక్షంలో దళిత గిరిజనుల మధ్యలోకి రావడానికి వైసిపి ప్రభుత్వం భయపడే రోజులు వస్తాయని హెచ్చరించారు. చట్టాలను గౌరవించి ప్రజలకు న్యాయం చేసే కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్, లోకేష్ ల ఆలోచనలను దళిత గిరిజనులకు ఎంతో తోడ్పాటు ఇవ్వాలని ఆకాంక్షించారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వ పాలన పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులుగా అడపా

- అడపాకు పలువురు అభినందనలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం నియోజకవర్గ కోరుకొండ మండలం వైఎస్ ఆర్సిపి మండల అధ్యక్ష లుగా అడపా కనక రాజును నియ మిస్తూ వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు వెలువ రించారు. గురువారం పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులు అడపా కనకరాజుకు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో వైయస్ఆర్ సీపీ మండల కోఆర్డినేటర్, కోటి సర్పంచ్ వంటి పదవులు నిర్వహించి, పార్టీని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన విషయం తెలిసిందే. భవిష్యత్తులో వైయ స్సార్సీపీలో మరి ఉన్నత పదవులు అధిరోహించాలని పలు వురు ఆకాంక్షించారు. అనంతరం కనకరాజు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో పార్టీ మండల అధ్య క్షులు పదవి ఇచ్చినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి, జక్కంపూడి కుటుంబానికి, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు. భవి ష్యత్తులో అందరితో మమేకమై క్షేత్రస్థాయిలో పార్టీని ముందుకు తీసుకు వెళ్దామన్నారు

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలి

-ప్రమాదాల్లో బాధితులకు సహకరించాలి : డీఎస్పీ శ్రీకాంత్



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ఆటో డ్రైవర్లు అందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించి, సురక్షితంగా గమ్యం చేరుకోవాలని రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ అన్నారు. గురువారం కోరుకొండ ఎస్సై శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్, సురక్షిత ప్రయాణం వంటి అంశాలపై రాజమహేంద్రవరం ఉత్తర మండల డిఎస్పి వై శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని,యూనిఫామ్ ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ఆటో లలో పరిమితికి మించి ప్యాసింజర్లను ఎక్కించు కోరాదన్నారు. వివిధ ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకు వెళ్లడానికి ఆటో డ్రైవర్ల అందరూ సహ కరించా లన్నారు.గంజాయి,నాటు సారా,మద్యం ఆటోలలో సరఫరా చేయడానికి ఆటో డ్రైవర్లు సహక రించకూడదని, అట్టివారు ఉన్నఎడల పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన డ్రైవర్లకు తగిన బహుమతి ఇవ్వబడునని,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించి,సురక్షితంగా గమ్యం చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి శ్రీకాంత్, ఎస్ఐ శ్యాంసుందర్, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పై అవగాహన

- మెదడుకు వచ్చే రుగ్మతలను ఎలా గుర్తించాలి
- విజ్ఞాన అవగాహన సదస్సులోడాక్టర్ జమ్ము కోదండరామ్



**నిడదవోలు, విశ్వం వాయిస్:** బర్డ్ ఫ్లూ పై ఎవరూ ఆందోళన పడవద్దని అవగాహనతో కొంత జాగ్రత్తలు తీసుకోవాలని రాజమండ్రి విశ్రాంతి ఆరోగ్య అధికారి ఎమ్వీఆర్ మూర్తి సూచించారు. గురువారం నిడదవోలు ఆనంద్ ఇన్ కాన్ఫరెన్స్ హాల్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది పీఎంపీ అసోసియేషన్) నిడదవోలు, కొవ్వూరు మండలాల ఆధ్వర్యంలో వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు మండల అధ్యక్షులు పోతుల సత్య వరప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజమండ్రి విశ్రాంత ఆరోగ్య అధికారి డాక్టర్ ఎమ్వీఆర్ మూర్తి మాట్లాడుతూ కోళ్ళ నుంచి మనుషులకు బర్డ్ ఫ్లూ సోకడం పై ఆందోళన పడవద్దని ఎవరికైనా జ్వరం, గొంతునొప్పి,కళ్ళు గులాబీ లేదా ఎరుపురంగులోకి మారడం, తలనొప్పి, కండరాల నొప్పి, వాంతులు, వీరోచనాలు, ఆయాసం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరగా ఉన్న వైద్యుడి వద్దకు వెళ్ళాలని అన్నారు.అలాగే చికెన్, గుడ్లు తీసుకునే వారు 100? ఉష్ణోగ్రతలో ఉడికించి తీసుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని, అంత అధిక ఉష్ణోగ్రతలో ఆ వైరస్ బ్రతకదని చెప్పారు. అలాగే రాజమండ్రికి చెందిన సన్ స్టార్ ఆసుపత్రి న్యూరోసర్జన్ డాక్టర్ జమ్ము కోదండరామ్ మాట్లాడుతూ మెదడుకు వచ్చే రుగ్మతలను ఎలా గుర్తించాలి, ఏవిధమైన ప్రాథమిక వైద్యం అందించాలో వివరిస్తూ బ్రెయిన్ స్ట్రోక్ లో తొలి మూడు గంటల సమయంలో చేసే చికిత్సే పక్షవాతం రాకుండా కాపాడుతుందని అన్నారు. సయాటికా నొప్పి గురించి, బ్రెయిన్ ట్యూమర్లు,స్పైన్ ట్యూమర్లు గురించి వివరించారు. ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ ఎన్ సుధాకర్ మాట్లాడుతూ సీజనల్ గా వచ్చే జ్వరాలు బ్యాక్టీరియా వలన వస్తున్నాయా, వైరస్ వలన వస్తున్నాయా తెలుసుకుని వైద్య సేవలందించాలని,అత్యవసర సమయంలో పీఎంపీలు అందించే ప్రాథమిక చికిత్స ల గురించి వివరించారు. ప్రజలతో మమేకమై ఉండే పీఎంపీలు నూతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర మీడియా కన్వీనర్, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి పీ చిన్ని, మండల కార్యదర్శి పాండురాకుల వీర వెంకట సత్యనారాయణ, కోశాధికారి పేరూరి ధాన శంకర్, సీహెచ్ సత్యనారాయణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఓ ఎన్ జి సి కెజి బేసిన్లో కాంట్రాక్టు డ్రైవర్స్ కు కనీస వేతనాలు పెంచాలి

- ఫెయిర్ వేజ్ పాలసీ అమలు చేయాలి,
- అక్రమంగా తొలగించిన కార్మిక నాయకులని విధుల్లోకి తీసుకోవాలి
- రాజమండ్రి అసెట్ కార్యాలయం వద్ద ధర్నాలో డిమాండ్
- మద్దతు తెలిపిన ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరావు,టీ అరుణ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఓ.ఎన్.జి.సి బేస్ కాంప్లెక్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు డ్రైవర్ల కష్టాన్ని కాంట్రాక్టర్లు, ఒక యూనియన్ నాయకుడు దోచుకుంటున్నారని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు, టి.అరుణ్ తెలిపారు. గురువారం స్థానిక ఓ.ఎన్.జి.సి బేస్ కంప్లెక్స్ మెయిన్ గేటు ఎదురుగా ఓ.ఎన్.జి.సి కాంట్రాక్ట్ డ్రైవర్స్, సి ఐ టి యు నాయకులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఐవి,అరుణ్ మాట్లాడుతూ ఓ.ఎన్. జి.సి కె జి బేసిన్ రాజమండ్రి అసెట్ లో 350 మందికి పైగా డ్రైవర్లు కాంట్రాక్టు వర్కర్లుగా పనిచేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లు యాజమాన్యం తో కుదుర్చుకున్న ఒప్పంద నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని తెలిపారు. సెంట్రల్ లేబర్ డిపార్ట్మెంట్ నిర్దేశించిన కనీస వేతనంతో పాటు అదనంగా 35 శాతం ఫెయిర్ వేజ్, రోజుకు 50 రూపాయాలు, సెలవు జీతం, బోనస్, పి ఎఫ్, ఈ ఎస్ ఐ, ఈ ఎస్ ఐ పరిమితి దాటిపోతే ఇన్సూరెన్స్ ఇతర సౌకర్యాలు ఇవ్వాలని దీనికి అంగీకరించిన వారే టెండర్లు వేసేందుకు అనుమతి ఉన్నదని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం వరకూ నెలకు రూ.22 వేల నుంచి రూ25వేలు వేతనం కాంట్రాక్టు డ్రైవర్స్ తీసుకునే వారని తెలిపారు. కార్మికులు అందరూ పెట్రోలియం ఎంప్లాయిస్ యూనియన్ లో సభ్యులని ఆ యూనియన్ నాయకుడు సురేష్ వద్ద కార్మికులు పలు మార్లు మొర పెట్టుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవని తెలిపారు. చివరికి గత్యంతరం లేక కార్మికులు ఆ సంఘానికి రాజీనామా చేసి సిఐటియు లో చేరారని కార్మిక శాఖ వద్ద కేసు వేశారని తెలిపారు.తమ కష్టానికి తగ్గ కనీస వేతనం ఓ ఎన్ జి సి సంస్థ నిబంధనల ప్రకారం ఇవ్వమని అడిగినందుకు 4 గురుని ఉద్యోగాల నుండి నిలుపుదల చేసారని విమర్శించారు. ఇంత దోపిడీ జరుగుతుంటే సంస్థ యాజమాన్య అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ లపై చర్యలు తీసుకొని డ్రైవర్లకు కనీసం వేతనంతో పాటు ఫెయిర్ వెజ్ చెల్లించాలని డిమాండ్ చేశారు.

## శ్రీరాజశ్యామలా సహిత పంచాయతన, ఆపూర్వ అతిరుద్ర మహాయజ్ఞం ప్రారంభం

- మహాయజ్ఞంలో భక్తులు పాల్గొని తరించండి
- కృష్ణసోమయాజి,ముసునూరి అయ్యప్ప వివరాలు వెల్లడి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** లోకాసమస్త సుఖినోభవంతు అనే సదుద్దేశంతో రాజమండ్రిలో మొట్టమొదటిసారిగా శ్రీ రాజశ్యామలా సహిత పంచాయతన పూర్వక అతిరుద్ర మహాయజ్ఞం నిర్వహిస్తున్నట్లు యజ్ఞ సారథ్యం వహిస్తున్న కడియాల వెంకట కృష్ణ సోమయాజి చెప్పారు. గోదావరిగట్టున ఉన్న శ్రీ త్యాగరాజ నారాయణదాసు సేవా సమితి ఆవరణలో గురువారం మహాయజ్ఞం ప్రారంభించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.శ్రీ భోగలింగేశ్వర ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో 12 రోజులపాటు ఈ మహాయజ్ఞం జరుగుతుందన్నారు.ఈనెల 24 వ తేదీ వరకు తన సారథ్యంలో 150 మంది పండితులు ఈ మహాయజ్ఞం నిర్వహిస్తారని వివరించారు.నిత్యం ఉదయం నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,గమపతి, సుబ్రహ్మణ్యం,రాజశ్యామలా జపాలు,రుద్ర హెూమాలు, సూర్యనమస్కారాలు,చండీ పారాయణలు జరుగుతాయని కృష్ణ సోమయాజి తెలిపారు. సనాతన ధర్మంలో యజ్ఞయాగాలు అత్యంత ప్రధానమైనవని,వాటిని భావితరాలకు తెలియచేయాలని అన్నారు.ప్రస్తుతం ప్రతి ఒక్కరూ విద్య, ఉద్యోగ వ్యాపార ఒత్తిడిలో ఉన్నారని అలాంటి వారంతా కొంతసమయాన్ని దైవ సేవకు అర్పితం చేస్తే అన్నీ సక్రమంగా జరగడానికి అవకాశం ఉందన్నారు.ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక, ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.22 వ తేదీ సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి సామూహిక శాంతి కల్యాణం జరుగుతుందని కృష్ణ సోమయాజి చెప్పారు.నిర్వాహకుడు ముసునూరి అయ్యప్ప మాట్లాడుతూ రాజమండ్రిలో మొదటిసారిగా 150 మంది పండితులతో శ్రీ రాజశ్యామలా సహిత పంచాయతన పూర్వక అతిరుద్ర మహాయజ్ఞం నిర్వహిస్తున్నామని భక్తులు ఈ మహాయజ్ఞంలో పాల్గొని తరించాలని కోరారు.ఆధ్యాత్మిక ప్రవచనాల్లో భాగంగా ఈనెల 14 వ తేదీ సాయంత్రం బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ చే సర్వం శివమయం ప్రవచనం జరుగుతుందని అయ్యప్ప తెలిపారు.సాయంత్రం సమయంలో అన్నమాచార్య కీర్తనలు, సుందరాకాండ ప్రవచనం, నిజజీవితంలో ఆధ్యాత్మికత తదితర అంశాలపై కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.మహాయజ్ఞంలో 12 రోజులు పాల్గొనదలచినవారు తమ గోత్రనామాలతో ముందుగా టిక్కెట్స్ బుక్ చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు 1000 మందికి పైగా అన్నసమారాధన జరుగుతుందని, దాతలు సహకరించాలని కోరారు. విలేకరుల సమావేశంలో నారాయణమూర్తి, జె.వి.సు బ్రహ్మణ్యం, ఉమాశంకర్, సంతోషి,కొమాండూరి కుమారి పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కూటమి నాయకులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆదేశానుసారం 27వ తారీఖున జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని ఉమ్మడి గోదావరి జిల్లాల కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలు, హై స్కూల్స్, ప్రభుత్వ కార్యాలయాలలో గ్రాడ్యుయేట్ ఓటర్ల వద్దకు జనసేన తెలుగుదేశం బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, జనసైనికులు వెళ్ళి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడు నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మట్టా వెంకటేశ్వరావు ,కారిచర్ల విజయ శంకర్ , మందపాటి జగపతి రాజు, కొనే శ్రీను , వరద చిన్ని , దాసరి రమేష్ , తోలేటి బాబు, గోకాడ సూర్యవతి , ఓలేటి లక్ష్మీ, రుద్రం నాగు, బొబ్బిరెడ్డి సూరిబాబు, గట్టి సత్యనారాయణమూర్తి, గట్టి పవన్ , పిల్లి జ్యోతి, తన్నీరు సురేష్, కొండాటి సత్యనారాయణ, పెంటపాటి శివ, కవల సురేష్ , తన్నీరు ఉమా మహేష్, తన్నీరు చైతన్య, తన్నీరు సీతారామ్, తాడికుప్పల శ్రీనివాస్, ఏగుబంటి నాగు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజశేఖర్ ని గెలిపిద్దాం కూటమి సత్తా చాటుదాం



**రాజవొమ్మంగి, విశ్వం వాయిస్ న్యూస్** రాజవొమ్మంగి మండలంలోని తంటికొండ పంచాయితీ ఒట్టిగడ్డ గ్రామంలో కూటమి గ్రాడ్యుయేట్, ఎమ్మెల్సీ, అభ్యర్థిగా పేరాబత్తుల రాజశేఖర్, గెలిపిద్దాం అని ఒట్టిగడ్డ,తెదేపా పార్టీ ప్రెసిడెంట్ ఉట చినబాబు, ఆధ్వర్యంలో గ్రామాల్లో ఎమ్మెల్సీ అభ్యర్థి అఖండ మెజారిటీతో గెలిపించాలని రంపచోడవరం నియోజకవర్గ పట్టబద్రులందరూ ఓటమి అభ్యర్థి బలపరిచినటువంటి రాజశేఖర్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని గ్రామాల్లో జోరుగా ప్రచారం చేస్తున్నారు వార్డు నెంబర్ బంగారు కుశరాజు, పల్లి పెద్దబ్బాయి, బంగారు కన్నబాబు, విషంశెట్టి చిన్నబాబు, మాకిరెడ్డి లోవరాజు, పల్లి రిషి, అప్పన్న, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, వీరబాబు, నల్లబెల్లి అప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జనసేన పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సర్వీసెస్ అథారిటీ బృందాలు ఇంటింటా సర్వే



**18 సంవత్సరాల లోపు ఉన్నఅంగవైకల్య పిల్లలను గుర్తిస్తున్నారు**

**రాజీవమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లు, వైద్య సిబ్బంది, న్యాయవాదులు బృందాలుగా ఏర్పడి గురువారం నుంచి ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నారు. అడ్డతీగల, రాజ వొమ్మంగి, వై.రామవరం మండలాల్లో 18 ఏళ్ల లోపు అంగవైకల్యం ఉన్న పిల్లల్ని గుర్తిస్తున్నారు. వారికి ప్రభుత్వ సదుపాయాలపై సదరం సర్టిఫికెట్ లేని వారిని గుర్తించడం, గ్రామాల్లో బాల్యవివాహాలు జరిగాయా అనే వివరాలను సేకరిస్తున్నారు



# జనజీవన స్రవంతిలోకి 19మంది మావోయిస్టులు

- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయిన మావోలు
- జనజీవన స్రవంతిలో కలిసే మావోలకు ఆపరేషన్ చేయూత
- భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ వివరాలు వెల్లడి



ఎటపాక / భద్రాదికొత్తగూడెం , విశ్వం వాయిస్ న్యూస్ : భద్రాద్రి జిల్లాలో మావోయిస్టులకు మరో భారీ దెబ్బ పడింది. భద్రాద్రి జిల్లాలో పోలీసుల ఆపరేషన్ సక్సెస్ అయింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఎదుట 19 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మా కమాండర్ గా వ్యవహరిస్తున్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ మొదటి బెటాలియన్ కు చెందిన ముగ్గురు సభ్యులున్నారు. పోరాడలేక అలసిపోయామని, సాధారణ జీవితం గడిపేందుకే లొంగిపోయినట్లు మావోయిస్టులు చెబుతున్నారు. ఈ మేరకు జనజీవన స్రవంతిలో కలిసే మావోలకు ఆపరేషన్ చేయూత పేరిట ప్రత్యేక సరెండర్ పాలసీని కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తోంది. ఇందులో భాగంగానే ఛత్తీస్ ఘడ్ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు కొంతమంది తెలంగాణ ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వారిలో సౌత్ బస్తర్ డీవీసీఎం నరోటి మనీష్ అలియాస్ ఆకాష్ ఉండగా అతనిపై రూ. 8లక్షల రివార్డు ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం ప్రకటించింది. లొంగిపోయిన వారిలో పీఎల్జీఏ మొదటి బెటాలియన్ కు చెందిన మడివి నంద , మడివి హండా , మడివి ఆడమ సహా పలువురు సెంట్రల్ కమిటీ మెంబర్లకు గార్డుగా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు. నందా , హండాపై 4లక్షల రివార్డు ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వం ప్రకటించింది. ఇక పలు విధ్వంసకర ఘటనల్లో కీలకపాత్ర పోషించిన 19 మంది మావోయిస్టులు ఆ పార్టీ సభ్యుల సరెండర్ లో కీలకపాత్ర పోషిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ యూనిట్ తెలిపింది. గత ఏడాది నుంచి ఇప్పటివరకు 78 మంది మావోయిస్టులను సరెండర్ చేసి 64 మందిని అరెస్ట్ చేసినట్లు పోలీస్ శాఖ వెల్లడించింది. జిల్లా పోలీసు యంత్రాంగం చేపట్టిన వినూత్న కార్యక్రమాల ఫలితంగానే 19 మంది మావోయిస్టు దళ సభ్యులు లొంగి పోయినట్లుగా ఎస్పీ రోహిత్ రాజ్ వివరించారు. లొంగి పోయిన వారికి ప్రభుత్వం నుంచి రావలసిన ఫలాలను అందిస్తామని ఎస్పీ అన్నారు. మావోయిస్టులు చేస్తున్న దుశ్చర్యల వల్ల అడవి ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రాణాలు పోగొట్టు కుంటున్నారని ఆయన తెలిపారు. మావో యిస్టులంతా వారి వారి సిద్ధాంతాలను వదిలివేసి పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని ఎస్పి రోహిత్ రాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి పరితోష్ పంకజ్, సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

## 104 కొత్త టెండర్ విధానంలో ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని 104 ఆవేదన వ్యక్తం చేస్తున్నారు- మా గోడు వినిపించుకోండి మహా ప్రభు



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :**

అల్లూరి సీతారామరాజు జిల్లా ఉపాధ్యక్షులు నిన్న రాత్రి మారేడుమిల్లీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వారు మాట్లాడుతూ ఆర్ ఎఫ్ పి జీతభత్యాలు విషయంలో మార్పు లేదని స్లాబ్ విషయంలో స్పష్టత లేదని అలాగే ఉద్యోగులకు ఏదైతే కొత్త కంపెనీ విషయంలో పిఎఫ్ వాటాను ఉద్యోగుల ఖాతా నుంచి సి టి సి విధానం ఉంటుందని ప్రభుత్వం వారు కొత్త ఆర్ ఎఫ్ పి లో పొందుపరచి యున్నారు.. దీనిని ఖండిస్తూ అలాగే 104 సీనియర్ డ్రైవర్లను 62 సంవత్సరాలకు పెంచాలని అలాగే ఎవరైతే 2020 డ్రైవర్, డీఈఓ లకు స్లాబ్ విధానం అమలుచేయాలని, ప్రస్తుతం పని చేస్తున్న డీఈఓ మరియు డ్రైవర్ జీతాలు పెంచాలి లనీ అలాగే ప్రభుత్వ నియామకాల్లో వేటేజి మార్కులు ఇవ్వాలని,ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని,అలాగే ఉన్న జీతాల కోత వల్ల ఉద్యోగులు అసహనం గా ఉన్నారు అని ఉపాధ్యక్షులు కోట్ల పవన్ కుమార్ ఉద్యోగుల గోడును వివరించారు. ఈ కార్యక్రమం లో రాజవొమ్మంగి, రంపచోడవరం, అడ్డతీగల, గంగ వరం, దేవిపట్నం, మారెడుమిల్లి , చింతూరు, నెల్లిపాక,వి ఆర్ పురం కూనవరం ఏజెన్సీ అన్ని మండలాల నుండి ఉద్యోగులు మరియు జిల్లా నాయకులు అయినా జిల్లా ట్రెజరీ వరప్రసాద్ కోర్ సభ్యులు ఎం శ్రీనివాస్ గుయ్యం నవీన్ కుమార్ అలాగే జిల్లా నాయకులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు పిలుపు నివ్వగానే సుదూర ప్రాంతలనుండి ఉద్యోగులు రావడం జరిగింది

# ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 35 మంది పోటీ..

**ఏలూరు, విశ్వంవాయిస్ న్యూస్:** తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల్లో గురువారం 8మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు.ఈ ఎన్నికలకు సంబంధించి 54 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా వివిధ కారణాలతో 11 మంది అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించగా, మరో 8 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించు కున్నారు. దీంతో ఎమ్మెల్సీ ఎన్నికల పోటీల్లో 35మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈనెల 27వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహించబడుతుంది.

నామినేషన్లు ఉపసంహరించుకున్న అభ్యర్థులు..

1.గద్దే విజయలక్ష్మి (స్వతంత్ర అభ్యర్థి), 2. డా. కవల నాగేశ్వరరావు(స్వతంత్ర అభ్యర్థి),3.దుర్గారావు పచ్చిగొళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 4. పేరాబత్తుల సత్యవాణి (స్వతంత్ర అభ్యర్థి), 5. బాలాజీ గుండుమోలు(స్వతంత్ర అభ్యర్థి), 6. పిల్లంగోళ్ల లీలా నగేష్ (స్వతంత్ర అభ్యర్థి), 7. సత్తిరాజు స్వామి(స్వతంత్ర అభ్యర్థి), 8. చక్రపాణి కోండ్రు(స్వతంత్ర అభ్యర్థి),

పోటీలో ఉన్న అభ్యర్థులు.. 1. పేరాబత్తుల రాజశేఖరం (తెలుగుదేశం), 2. కాట్రు నాగబాబు(తెలుగు నవగర్జన), 3. షేక్ హుస్సేన్(రిఫార్మ్ పార్టీ ఆఫ్ ఇండియా), 4. కట్టా వేణుగోపాలకృష్ణ(స్వతంత్ర అభ్యర్థి), 5. కాంద్రేగుల నరసింహం (స్వతంత్ర అభ్యర్థి),6. కాళ్లూరి కృష్ణమోహన్ (స్వతంత్ర అభ్యర్థి), 7. కుక్కుల గోవిందరాజు (స్వతంత్ర అభ్యర్థి),8. కునుకు హేమాకుమారి(స్వతంత్ర అభ్యర్థి), 9. కైలా లావణ్య(స్వతంత్ర అభ్యర్థి) 10.గౌతం బాబు కొల్లు(స్వతంత్ర అభ్యర్థి), 11. చిక్కాల దుర్గారావు (స్వతంత్ర అభ్యర్థి), 12. తాళ్లూరి రమేష్(స్వతంత్ర అభ్యర్థి), 13. దత్తాత్రేయ నోరి(స్వతంత్ర అభ్యర్థి), 14. దిడ్ల వీరరాఘవులు(డివి రాఘవులు) (స్వతంత్ర అభ్యర్థి), 15. దొరబాబు యాళ్ల (స్వతంత్ర అభ్యర్థి), 16. నీతిపూడి సత్యనారాయణ (స్వతంత్ర అభ్యర్థి), 17. పినిపే నాగభూషణవర్మ (స్వతంత్ర అభ్యర్థి), 18. పిప్పళ్ల సుప్రజ(స్వతంత్ర అభ్యర్థి), 19. పేపకాయల రాజేంద్ర(శుభ) (స్వతంత్ర అభ్యర్థి), 20. బొడ్డు శ్రీనివాసరావు(స్వతంత్ర అభ్యర్థి),21. బొమ్మనబోయిన వివిఎస్ఆర్ మూర్తి(స్వతంత్ర అభ్యర్థి), 22. బొమ్మిడి సన్నిరాజ్(స్వతంత్ర అభ్యర్థి), 23. బండారు రామమోహన్ రావు(స్వతంత్ర అభ్యర్థి), 24. భీమేశ్వరరావు చిక్కా(స్వతంత్ర అభ్యర్థి), 25. మాకే దేవిప్రసాద్(స్వతంత్ర అభ్యర్థి), 26. మెర్ల శాస్త్రులు(స్వతంత్ర అభ్యర్థి), 27. మోకన అంబేద్కర్(స్వతంత్ర అభ్యర్థి), 28. రాజపూడి (స్వతంత్ర అభ్యర్థి), 29. జెటి రామారావు (స్వతంత్ర అభ్యర్థి), 30. రేవులగడ్డ మహేష్ బాబు(స్వతంత్ర అభ్యర్థి), 31. వానపల్లి శివగణేష్ (స్వతంత్ర అభ్యర్థి), 32. యం.శ్రీనివాసరావు (స్వతంత్ర అభ్యర్థి), 33. శ్రీనివాస్ విష్ణువఝుల (స్వతంత్ర అభ్యర్థి), 34. జి.వి. సుందర్(స్వతంత్ర అభ్యర్థి),35. హాసన్ షరీఫ్. అభ్యర్థులు తుది పోటీలో ఉన్నారు.

## దివ్యాంగుల ధ్రువపత్రాల రీ వెరిఫికేషన్ చింతూరులో ఏర్పాటు చేయాలి

- నాలుగు మండలాలను కలిపి ఒక ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలి
- గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా పింఛన్ పొందుతున్న వికలాంగుల రీ వెరిఫికేషన్ చింతూరులోనే చేపట్టాలని గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల రీ వెరిఫికేషన్ కోసం వారిని పాడేరు, రంపచోడవరం ఆసుపత్రులకు వెళ్లాలని అధికారులు తేదీలు ఇస్తున్నారని , జిల్లా కేంద్రానికి , డివిజన్ కేంద్రాల్లోకి వెళ్ళాలంటే సుమారు 400 కిలోమీటర్లు వెళ్ళవలసి వస్తుందని, అందుకు చాలా ఖర్చుతో కూడినదని, అంతేకాకుండా రవాణా సౌకర్యం కూడా సరిగ్గా లేకుండా పోయిందన్నారు. అంత దూరం వెళ్లడానికి దివ్యంగులు ఇబ్బంది పడు తున్నారని, కావున వీరందరిని చింతూరులో స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వారిని చింతూరులోనే రీ వెరిఫికేషన్ చేసుకునే విధంగా చూడాలన్నారు. ఇదిలా ఉంటే ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా రంపచోడవరం జిల్లా కానీ, ఈ నాలుగు మం డలాలకు కలిపి ఒక ప్రత్యేక జిల్లాను చేయాలని గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ డిమాండ్ చేశారు.

## ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలి

**డీఈ , ఏఈలకు సూచించిన ఐటీడీఏ పీవో రాహుల్**

**పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం**



**ఎటపాక / భద్రాచలం , విశ్వ వాయిస్ న్యూస్ :** గిరిజన గ్రామాలలో ఐటీడీఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా జరుగుతున్న పనులు సంబంధిత ఇంజనీరింగ్ డీఈలు, ఏఈలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సంబంధిత డీఈలు, ఏఈలకు సూచించారు. గురువారం నాడు తన ఛాంబర్ లో ఇల్లందు సబ్ డివిజన్ ఇంజనీరింగ్ విభాగము డిఈ , ఏఈలతో డివిజన్ లో జరుగుతున్న పనుల పురోగతిపై ఆయన మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా పీఓ రాహుల్ మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించిన పనులు పెండింగ్ లో లేకుండా ముఖ్యంగా కిచెన్ షెడ్ , డైనింగ్ హాల్ తప్పనిసరిగా నిర్మాణం పూర్తి కావాలని, అలాగే అడిషనల్ క్లాస్ రూములు , పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు పూర్తిస్థాయిలో జరగాలని , వైరాలో గిరిజన భవనం, పాఠశాల డార్మెటరీ నిర్మా ణానికి సంబంధించిన పనులు ఫిబ్రవరి 20వ తేదీ నాటికి పూర్తయ్యే విధంగా చూడాలని, పనుల పట్ల నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్ల చుట్టూ తిరగకుండా వేరే కాంట్రాక్టర్లకు పనులు అప్పగించి పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. గుండాల మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేసే సిబ్బంది నివాసగృహాల పనులు పూర్త య్యేలా చూడాలని, గిరిజన గ్రామాలలో జరుగు తున్న రోడ్డు పనులు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం పనులు మార్చి 31 నాటికి పూర్తి కావాలని అన్నారు. పనులు పూర్తయిన వెంటనే దానికి సంబంధించిన ఎంబీఏ రికార్డు వెంటనే కార్యాల యానికి అందజేయాలని, పురోగతిలో ఉన్న పనులు అన్ని పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ఆశ్రమ పాఠశాలలు, అంగన్వాడి సెంటర్ల మైనర్ రిపేర్లు ఏమైనా ఉంటే దానికి సంబంధించిన ప్రతి పాదనలు తయారు చేసి పనులు ప్రారంభించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్ర శేఖర్, డిఈ రాజు, ఏఈలు శ్రీకాంత్, హిమజ, విజయ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు 146వ జయంతి వేడుకలు

**- భద్రాచలం టిఎన్జీవోస్ నాయకుల ఆధ్వర్యంలో**



ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ : సరోజినీ నాయుడు 146వ జయంతిని పురస్కరించుకొని గురువారం నాడు భద్రాచలంలో టిఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు , సెక్రెటరీ గగ్గూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో టిఎన్జీవోస్ నాయకులు సరోజినీ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రాన్ని సిద్ధించడంలో ఎందరో మహానుభావులు వారి ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు స్వాతంత్ర ఫలాలు భారత పౌరులైన మనము అనుభవిస్తున్నామని తెలుపుతూ, మహిళా హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వారిలో సరోజిని నాయుడు అగ్రగన్యులని తెలిపారు. ప్రతి ఒక్క భారతీయ పౌరుడు వారిని సందర్భోచితంగా జ్ఞాపకం చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ , శ్రీనివాస్ , అంజిబాబు , హరీష్ , పాషా తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారులు విచారణ బట్టి చర్యలు తీసుకుంటాం తప్పు చేసిన వారిని విడిచి పెట్టేది లేదు

**విద్యాశాఖ సూపరిన్టెంట్ ఇంజనీర్ ప్రసాద్**

**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్**



రాజవొమ్మంగి మండలంలోని గురువారం నాడు పాడేరు విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ ప్రసాద్ రాజవొమ్మంగి విద్యుత్ శాఖ కార్యాలయంలో జరిపిన సామాజిక తనిఖీల సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాజవొమ్మంగి గ్రామ చివరలో ఏర్పాటు చేసిన 11 విద్యుత్ స్తంభాల గురించి విలేకరులు ప్రశ్నించగా, ఆయన స్పందిస్తూఆ విషయంలో ఉన్నత స్థాయి అధికారులకు ఫిర్యాదు అందినట్లు తెలిపారు. దీనిపై విజిలెన్స్ అధికారులు, పోలీసు అధికారులు విచారణ పూర్తి చేసిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల్లో ఎలాంటి అనుమానాలు ఉండకూడదని, విచారణ అనంతరం స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని ఇంజనీర్ ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలు తమకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ ఘటనపై ఇంకా విచారణ కొనసాగుతుండడంతో, అధికారుల తుది నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

## ప్రస్తుత రాజకీయ విధానాలలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపు అవసరం

**గిరిజన రాష్ట్ర అధ్యక్షుడు లోత రామారావు పిలుపు**



**రాజవొమ్మంగి విశ్వం వాయిస్ న్యూస్ :**


ఉమ్మడి రాష్ట్రంలో పిడిఎఫ్ అభ్యర్థులు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తూ హక్కులు, డిమాండ్ల సాధనకు మండలిలో తమ గొంతు వినిపిస్తున్న పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపును కాంక్షిస్తూ రాజవొమ్మంగి లో గిరిజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు ప్రచారం నిర్వహించారు. ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక కార్మిక సామాజిక ప్రజా సంఘాల బలపరిచిన ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి దిడ్ల వీరరాఘవులు కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు అంకె వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్ట బద్రుల ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.చిరు ఉద్యోగులు, కార్మికులు పక్షాన నిలిచే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపిం చాలన్నారు. జిల్లాలో నెలకొన్న అనేక సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన పరిష్కారం మార్గాలకు ప్రభుత్వాలకు సూచన చేయగల సామర్థ్యం ఉన్న పిడిఎఫ్ అభ్యర్థి వీర రాఘవులును గెలిపించి మండలికి పంపించాలన్నారు. ఏపి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సమగ్ర శిక్ష ఉద్యోగుల ఫెడరేషన్,నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు జెఏసి తరఫున పిడిఎఫ్ అభ్య ర్థులకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం, ప్రజాసంఘాల నాయకులు కొండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం,పెయ్యల పాపారావు, కె ప్రవీణ్, కె అప్పలరాజు తదితరులు పాల్గొన్నరు.

## రామాలయాలకు విరాళాలు అందించిన జాతీయ జనతా పార్టీ నాయకులు కంబాల ఘన స్వాగతం



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలంలోని పడాల వారి రామాలయానికి మరియు సంత మార్కెట్లో గల సీతా రామాంజనేయ స్వామి వారి పునఃనిర్మాణానికి విశ్వహిందు పరిరక్షణ, భారతీయ జనతా పార్టీ నాయకులు,సి ఎమ్ డి గ్రూప్ అధినేత కంబాల శ్రీనివాసరావు ఒక్కొక్క రామాలయానికి లక్ష రూపాయలు చొప్పున వేరు వేరు ప్రాంతాల్లో ఉన్న ఆ రెండు రామాలయాలకు రెండు లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. మండల కేంద్రానికి విచ్చేసిన కంబాలను అలయ కమిటీ సభ్యులు సాలువాతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ నరేంద్ర మోదీ నాయకత్వంతోనే భారతదేశం అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. మన దేశం హిందూ భారతదేశం అని విశ్వ హిందూ సంరక్షణను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. మనదేశసంస్కృతికి, సంప్రదాయాలకు ఎంతో విలువలను ఇస్తుందని అన్నారు. దైవ్యత్వంతోనే యువతకు చెడు ఆలోచనలు,చెడు వ్యసనాలు ఉంటవని,తద్వారా జీవనవిధానంలో మరెన్నో మార్పులు వస్తాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మద్దాల కొండలరావు,దాసరి సుబ్బారావు,కుచ్చర్ల చంటి,కాంద్రు వీరన్న,కోంద్రపు నాగమణి,కోట కృష్ణ కుమారి,పడాల శ్రీను,దేవుడబ్బాయి,మాదవరపు మురళి,సాంబేలపు బాలయోగి,బిజెపి నాయకులు తదితర ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com



## కింగ్‌ఫిషర్ క్యాలెండర్ గర్ల్స్‌లో ఐషా శర్మ

ఐషా శర్మ మరియు ఫ్యాషన్ ఎల్లప్పుడూ జంట పదాలు. ఆమె మోడల్‌గా తన కెరీర్‌ను ప్రారంభించింది మరియు ఆమె మొదటి ప్రదర్శన ఇక్ వారి అనే మ్యూజిక్ వీడియోలో. ఈ వీడియోలో ఆయుష్మాన్ ఖురానా ఉన్నారు. ఇంతలో ఐషా హిందీ చిత్రం సత్యమేవ జయతేలో తొలిసారిగా నటించింది. మోడల్‌గా ఐషా మంచి విజయాన్ని అందుకుంది. చాలా ప్రసిద్ధ బ్రాండ్లు ఆమెను పబ్లిసిటీకి ఎంచుకున్నాయి. ఆమె లాక్మే, పెప్సీ మరియు క్యాంపస్ షూస్ వంటి ప్రసిద్ధ ఉత్పత్తులను ఆమోదించింది. కింగ్‌ఫిషర్ క్యాలెండర్ గర్ల్స్‌లో ఒకరు కావడం కూడా ఆమె కెరీర్‌కు సహాయపడింది. ఈ పాత్ర మోడలింగ్ ప్రపంచంలో ఆమె దృష్టిని పెంచింది. కానీ ఆమె ప్రత్యేకత ఏమిటంటే ఆమె ఫ్యాషన్‌లో ఆమెను గుంపులో నిలబడేలా చేస్తుంది. ఆమె ధరించే ప్రతిదానికీ ఆమె తనదైన శైలిని మరియు వ్యక్తిత్వాన్ని తెస్తుంది. ఆమె నమ్మకమైన రూపం కోసం ఆమె అభిమానులు ఆమెను ఆరాధిస్తారు మరియు ప్రజలు ఎల్లప్పుడూ తెరపై ఆమె బలమైన ఉనికిని గమనిస్తారు.

సినీ వాయిస్ CINEMA

## నాని సినిమాలో మరో ఇద్దరు హీరోలు



సరిపోదా శనివారం సినిమా తర్వాత నేచురల్ స్టార్ నాని నటిస్తున్న సినిమా హిట్ ది థర్డ్ కేస్. శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను నాని తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా మే 1న ప్రేక్షకుల ముందుకు రానున్నట్టు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. పవర్‌ఫుల్ యాక్షన్ తో బ్రూటల్ థ్రిల్లర్ గా రూపొందుతున్న ఈ సినిమాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే హిట్ ఫ్రాంచైజ్ సిరీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ గా ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ అందుకోగా, ఈ మూడో భాగం ఎప్పుడెప్పుడొస్తుందా అని అందరూ వెయిట్ చేస్తున్నారు. దీంతో ఈ హిట్3ను మరింత గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ శైలేష్. హిట్3 నుంచి ఇప్పటికే రిలీజైన ఫస్ట్ లుక్ టీజర్, పోస్టర్లకు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. అర్జున్ సర్కార్ గా నాని చాలా బలమైన పోలీస్ పాత్రలో కనిపించనున్నట్టు హిట్2 క్లైమాక్స్ లోనే క్లారిటీ ఇచ్చారు. నాని తన కెరీర్లోనే మొదటిసారిగా పోలీస్ పాత్రలో కనిపించనున్న సినిమా ఇది. శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఆసక్తికర విషయం వినిపిస్తోంది. హిట్3 లో నానితో పాటూ మరో ఇద్దరు హీరోలు కూడా కనిపించనున్నారని తెలుస్తోంది. వారు మరెవరో కాదు. హిట్ ఫస్ట్ కేస్‌లో నటించిన అడివి శేష్ ఒకరు కాగా, హిట్ సెకండ్ కేస్ లో నటించిన విశ్వక్ సేన్ మరొకరు. ఈ ఇద్దరు యంగ్ హీరోలు హిట్3లో స్పెషల్ క్యామియోలు చేయనున్నట్టు ఫిల్మ్ నగర్ వర్గాల్లో వార్తలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమాతో పాటూ నాని ,శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ది ప్యారడైజ్ సినిమాను చేస్తున్న విషయం తెలిసిందే. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమా కథ చాలా కొత్తగా ఉందని ఆల్రెడీ టాక్ వినిపిస్తుంది. ఇప్పటికే నాని, శ్రీకాంత్ కాంబినేషన్‌లో దసరా సినిమా వచ్చి ఆ సినిమా బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

## విశ్వంభర ఇప్పట్లో వచ్చేలా లేడుగా !



ఎంతో నమ్మకంగా చేసిన భోళా శంకర్ సినిమా డిజాస్టర్ అవడంతో ఆ తర్వాతి సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు, గ్యాప్ తీసుకుని మరీ మెగాస్టార్ చిరంజీవి తన తర్వాతి సినిమాను బింబిసార ఫేమ్ వశిష్ట దర్శకత్వంలో చేయడానికి నిర్ణయం తీసుకున్నాడు. విశ్వంభర అనే టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుంది. వాస్తవానికి ఈ సినిమాను సంక్రాంతికే రిలీజ్ చేద్దామనుకున్నారు. కానీ సినిమా షూటింగ్ పూర్తి అవకపోవడం, రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్‌ను సంక్రాంతికి రిలీజ్ చేయాలని నిర్మాత దిల్ రాజు కోరడంతో చిరూ తన సినిమాను పోస్ట్ పోన్ చేసుకున్నాడు. ఆ తర్వాత విశ్వంభరను సమ్మర్ కానుకగా రిలీజ్ చేద్దామనుకున్నారు. సోషియో ఫాంటసీ జానర్ లో రూపొందుతున్న ఈ సినిమాను సమ్మర్ లో రిలీజ్ చేస్తారని ఎప్పట్నుంచో వార్తలొస్తున్నాయి. కానీ ఇప్పుడు పరిస్థితులు చూస్తుంటే విశ్వంభర రిలీజ్ ఇంకా లేటవుతుందని అంటున్నారు. సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్ వర్క్స్ చాలా ఆలస్యంగా జరుగుతుండటమే దీనికి ప్రధాన కారణమని తెలుస్తోంది. వీఎఫ్ఎక్స్ ప్రధానంగా తెరకెక్కుతున్న సినిమా కావడంతో విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో డైరెక్టర్ వశిష్ట చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడట. తను ఆశించిన అవుట్‌పుట్ వచ్చేవరకు కాంప్రమైజ్ అవడం లేదట. టీజర్ విషయంలో వచ్చిన నెగిటివిటీని దృష్టిలో పెట్టుకునే వశిష్ట ఇంత జాగ్రత్త పడుతున్నట్టు తెలుస్తోంది. దీన్ని బట్టి చూసుకుంటే విశ్వంభర మరింత ఆలస్యమవడం ఖాయమని అర్థమవుతుంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుండగా, ఆస్కార్ విజేత కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. విశ్వంభరకు కీరవాణి ఇచ్చిన పాటలు విని ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయమని ఇప్పటికే డైరెక్టర్ వశిష్ట ఎలివేషన్స్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇదిలా ఉంటే చిరంజీవి విశ్వంభర తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు.

క్రీడా వాయిస్

### ఆ తప్పిదమే మా కొంపముంచింది: జోస్ బట్లర్



బ్యాటింగ్ వైఫల్యమే మరోసారి తమ ఓటమిని శాసించిందని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ అన్నాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఆఖరి మ్యాచ్‌లో సమష్టిగా చెలరేగిన భారత్ 142 పరుగుల భారీ తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్ అనంతరం తమ ఓటమిపై స్పందించిన జోస్ బట్లర్.. సిరీస్ మొత్తం తమ బ్యాటింగ్ వైఫల్యం కొనసాగిందని తెలిపాడు. 'ఈ సిరీస్ మొత్తం మా బ్యాటింగ్ ఒకేలా సాగింది. మేం అద్భుతమైన జట్టు చేతిలో ఓటమిపాలయ్యాం. మా బ్యాటింగ్ అప్రోచ్ బాగానే ఉంది. కానీ మేం మా ప్రణాళికలకు తగ్గట్లు ఆడలేకపోయాం. భారత్ మా ముందు భారీ లక్ష్యాన్ని నమోదు చేసింది. శుభ్‌మన్ గిల్ గొప్ప ఇన్నింగ్స్ ఆడాడు. మేం మరోసారి గొప్ప ఆరంభాన్ని అందుకున్నాం. కానీ గత మ్యాచ్‌ల కథనే రిపీట్ అయ్యింది. సుదీర్ఘ సమయం పాటు బ్యాటింగ్ చేసే మార్గం కనుగొనాలి. మేం ఓ మెరుగైన జట్టుకు వ్యతిరేకంగా నిలబడ్డాం. ఇది సవాల్‌తో కూడుకున్న వ్యవహారం.'అని జోస్ బట్లర్ చెప్పుకొచ్చాడు.శతక్కొట్టిన శుభ్‌మన్ గిల్.. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీయగా.. మార్క్ వుడ్(2/45) రెండు వికెట్లు పడగొట్టాడు. సకీబ్ మహ్మూద్, గస్ అట్కిన్సన్, జోరూట్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ.. ధోనీ రికార్డ్ బద్దలు !



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసిన తొలి భారత సారథిగా రోహిత్ శర్మ చరిత్రకెక్కాడు. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రికార్డ్‌ను అధిగమించాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా బుధవారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన మూడో వన్డేలో టీమిండియా 142 పరుగుల భారీ తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. రోహిత్ శర్మ సారథ్యంలో టీమిండియా ఇప్పటి వరకు నాలుగు ద్వైపాక్షిక సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. వెస్టిండీస్, శ్రీలంక, న్యూజిలాండ్‌తో పాటు ఇంగ్లండ్‌పై సిరీస్‌లను రోహిత్ సేన క్లీన్ స్వీప్ చేసింది.గతంలో విరాట్ కోహ్లీ, ఎంఎస్ ధోనీల నాయ కత్వంలో టీమిండియా మూడేసి సార్లు ప్రత్యర్థులను క్లీన్ స్వీప్ చేసింది. అంతేకాకుండా 4 వేర్వేరు దేశాలపై క్లీన్ స్వీప్ చేసిన తొలి కెప్టెన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. వన్డే క్రికెట్‌లో 14 ఏళ్లలో అత్యధిక క్లీన్ స్వీప్‌లను సాధించిన జట్టుగా నిలిచింది. టీమిండియా గత 14 ఏళ్లలో 12 సార్లు వన్డే సిరీస్‌లను క్లీన్ స్వీప్ చేసింది. భారత్ తర్వాత న్యూజిలాండ్ 10 క్లీన్ స్వీప్‌లతో రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 356 పరుగులకు ఆలౌటైంది. శుభ్‌మన్ గిల్ (102 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లతో 112) శతకంతో చెలరేగగా.. విరాట్ కోహ్లీ(55 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 52), శ్రేయస్ అయ్యర్(64 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 78) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్(4/64) నాలుగు వికెట్లు తీసాడు. రెండో వన్డేలో విధ్వంసకర శతకంతో చెలరేగిన రోహిత్ శర్మ(1).. ఈ మ్యాచ్‌లో మాత్రం రెండో బంతికే ఔటయ్యాడు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన ఇంగ్లండ్ 34.2 ఓవర్లలో 214 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. టామ్ బాంటన్(41 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గస్ అట్కిన్సన్(19 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 38) టాప్ స్కోరర్లుగా నిలిచారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు.

## ఆ విరామమే నాకు కలిసొచ్చింది..



భారత జట్టుకు దూరంగా ఉండటమే తనకు కలిసొచ్చిందని టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. దేశవాళీ క్రికెట్ ఆడుతున్నప్పుడు మధ్యలో దొరికిన విరామంలో తన టెక్నిక్‌పై ఫోకస్ పెట్టానని, ముఖ్యంగా డ్రాప్-ఇన్ షాట్స్‌తో సింగిల్స్ తీయడం నేర్చుకున్నానని శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో శ్రేయస్ అయ్యర్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. తొలి వన్డేలో విరాట్ కోహ్లీ మోకాలికి వాపు రావడంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్ అద్భుతమైన బ్యాటింగ్‌తో నెంబర్ 4 స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. తొలి వన్డేలో 59 పరుగులు చేసిన అయ్యర్.. రెండో వన్డేలో 44 పరుగులు.. మూడో వన్డేలో 78 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్ అనంతరం తన బ్యాటింగ్‌పై మాట్లాడిన శ్రేయస్ అయ్యర్.. దేశవాళీ క్రికెట్ సందర్భంగా ప్రతీ బంతి కట్, పుల్ షాట్స్ ఆడకుండా.. స్ట్రైక్ రొటేట్ చేయడం ఎంత ముఖ్యమో తెలుసుకున్నానని చెప్పాడు. ముఖ్యంగా శరీరానికి దగ్గరగా వచ్చే బంతులను సింగిల్స్‌గా మల్చడం సంతృప్తినిచ్చిందని చెప్పాడు.తొలి వన్డేలో వరుసగా రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత ధాటిగా ఆడి మూమెంటమ్ తీసుకురావాలనుకున్నాను. బంతిని క్లీన్‌గా హిట్ చేసే ప్రయత్నం చేశాను. నా బలాలను నమ్ముకొని పరుగులు రాబట్టే ప్రయత్నం చేశాను. రెండో వన్డేలో మ్యాచ్‌ను ముగించాలనే ఆలోచనతో బ్యాటింగ్ చేశాను. చివరి మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ అద్భుతమైన ప్లాట్‌ఫామ్ సెట్ చేశారు. అది నాకు ఉపయోగపడింది. అయితే ఈ మ్యాచ్‌లో నేను సెంచరీ చేస్తే బాగుండేది. దేశవాళీ క్రికెట్ ఆడే సమయంలో దొరికిన విరామాన్ని నా టెక్నిక్‌ను మెరుగు పరుచుకునేందుకు ఉపయోగించుకున్నాను.

విశ్వంవాయిస్
తెలుగుదినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
కెరీర్ వాయిస్
క్రీడా వాయిస్
హెల్త్ వాయిస్
కిడ్స్ వాయిస్
కిసాన్ వాయిస్
సక్సెస్ వాయిస్
తీర్పు వాయిస్
వనిత వాయిస్
విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com